


నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 26 జనవరి 2024 పేజీలు 12
ప్రకాశం బాపట్ల


# పశ్చిమలో తిరగని ఫ్యాన్ రెక్కలు

- వైకాపా కంచుకోటకు బీటలు
- నేతల అవినీతి, వర్గపోరుతో పార్టీ క్యాడర్ పరిస్థితి అగమ్యగోచరం
- వైకాపా క్యాడర్‌ను పట్టించుకోని నియోజకవర్గం వైకాపా ముఖ్యనేతలు
- వైకాపాను వీడి టిడిపిలోకి వెళుతున్న ముఖ్యనాయకులు
- టిడిపిలో భారీగా చేరికలకు ముహుర్తాలు ఏర్పాటు
- అభ్యర్థులను మార్చుకున్న వైకాపాకు కనిపించని గెలుపు అవకాశాలు

**పశ్చిమ ప్రకాశంలో ఫ్యాన్ రెక్కలు తిరగడం లేదు.. వైకాపాకు కంచుకోటగా ఉన్న ఆ మూడు నియోజకవర్గాలలో బీటలు వారాయి.. వైకాపా నేతల అవినీతి మరకలు ఒక వైపు.. మరో వైపు సొంత పార్టీలోనే వర్గపోరుతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతుండటంతో వైకాపా ముఖ్యనేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి.**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాలు 2019 ఎన్నికల వరకు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంది. అయితే ప్రస్తుతం పరిస్థితులు మారడం అవకాశం దక్కించుకున్న వైకాపా ముఖ్య నేతలు నియోజకవర్గాల అభివృద్ధి, ప్రజల సమస్యలను వదిలేసి పీలకల్లోతు అవినీతిలో కూరుకు పోయారు. సొంత పార్టీ వర్గీయులను పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో ఆ మూడు నియోజవర్గాల నుంచి టిడిపిలోకి వలసలు పెరిగాయి. వైకాపా ముఖ్యనేతలు తమ ఆర్థిక ప్రయోజనాల కోసం అధికార వ్యవస్థ ద్వారా



అక్రమాలకు పాల్పడటంతో పలువురు అధికారులు సస్పెండ్ అయిన సంఘటనలు ఉన్నాయి. మార్కాపురం వైకాపా నేత ఒక కొఠారీని ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ భూములు, సెటిల్మెంటర్లకు పాల్పడం రాష్ట్రస్థాయిలో చర్చకు దారితీసింది. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు సైతం విచారణ జరిగిపి సిఎంకు నివేదికలు అందజేయడం జరిగింది. దీంతో పాటు 2019లో పార్టీ గెలుపు కోసం కష్టపడిన వైకాపా క్యాడర్‌ను పట్టించుకోకపోవడంతో మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరులో అక్కడి పార్టీ పెద్దలపై బహిరంగగానే సొంత పార్టీ వర్గీయులు తిరుగుబాటును ఎగరవేశారు. గత రెండేళ్ల నుంచి నియోజవకర్గ స్థాయి నేతలపై సొంత పార్టీ వర్గీయులే తమ వ్యతిరేకతను వ్యక్తంచేస్తున్నా ఎలాంటి చర్యలకు ఉపక్రమించని వైకాపా అధిష్టానం ఎన్నికల నాటికి సరిచేసేందుకు ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. దీంతో నష్టాన్ని గ్రహించిన వైకాపా అధిష్టానం నష్టనివారణ చర్యలు తీసుకునే లోపే వైకాపాకు చెందిన

మిగతా 3లో



12లో...



# నేను లోకల్

- వలస పక్షులు వస్తుంటాయి.. పోతుంటాయి
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన చంద్రబాబు
- ఎన్నికల ప్రచారంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

# ఆసరా కాదు.. అక్కచెల్లెమ్మలకు టోకరా



- రాష్ట్రంలో అభివృద్ధి తప్ప అరాచకం విధ్వంసమే
- అంగన్వాడీలపై ప్రభుత్వం ఉక్కుపాదం
- డ్వాక్రా వ్యవస్థను నాశనం చేసిన వైసిపి
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వ పాలనలో అక్కచెల్లెళ్లకు ఆసరా కరువైందని, టోకరానే మిగిలిందని, రాష్ట్రంలో అభివృద్ధి తప్ప అరాచకం, విధ్వంసమే కొనసాగుతుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. నాడు అధికారం కోసం నేడు అధికారంలోకి వచ్చాక నోరు తెరిస్తే అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్‌రెడ్డి ఆచరణలో మహిళలను నిట్టనిలువునా మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీలపై కక్షకట్టి ఉక్కుపాదం మోపిన జగన్‌రెడ్డి ఆసరా కింద మహిళలను ఉద్ధరిస్తాననడం సిగ్గుమాలిన చర్య కాదా అని ప్రశ్నించారు.

చంద్రబాబు పాలనలో దినదిన ప్రవర్ధమానంగా వెలిగిన డ్వాక్రా

మిగతా 3లో

## ఏపి ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్సీ శ్రీకాంత్



3లో...

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

- బుల్లెట్ కంటే బ్యాలెట్ అత్యంత శక్తిమంతం
- 14వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి
- ఓటు హక్కు విలువను తెలియజేసేలా ర్యాలీ భారీ బెలూన్‌ను ఎగరవేసిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగం ప్రసాదించిన హక్కును, తమపై ఉన్న బాధ్యతను ఓటర్లందరూ గుర్తించి తప్పనిసరిగా ఓటు వేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి పిలుపునిచ్చారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం ప్రకాశం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత డి.ఆర్.ఆర్.ఎం. స్కూల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి స్వేచ్ఛగా ఓటును వినియోగించుకొనే హక్కును తెలియజేసేలా కలెక్టర్

మిగతా 3లో






## ఓటర్ల దినోత్సవం ర్యాలీ



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో గురువారం ర్యాలీ నిర్వహించారు. తహసిల్దారు జి నాగరాజు ఆధ్వర్యంలో అధికారులు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులతో కలసి నిర్వహించారు. రాజ్యాంగం కల్పించినటువంటి ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలంటూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో అనురాధ, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్,ఆర్ ఐ వెంకటేశ్వరరావు,బిఎల్వోలు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేమూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పసుపులేటి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పసుపులేటి రామకృష్ణ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిఐగా పనిచేసిన వెంకటేశ్వరరావు పదోన్నతి పై వేరే ప్రాంతానికి వెళ్ళగా,కొన్ని రోజులపాటు చుండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్, వేమూరు సర్కిల్ ఇన్చార్జి బాధ్యతలు నిర్వహించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా వేమూరు సర్కిల్ కు నూతన సిఐని నియమించారు.పసుపులేటి రామకృష్ణ గతంలో బాపట్ల ఎలక్షన్ కు సంబంధించి బాధ్యతలు నిర్వహించారు. బదిలీల్లో భాగంగా వేమూరుకు బదిలీపై వచ్చారు,వేమూరు నియోజకవర్గంలోని వేమూరు, కొల్లూరు,భట్టిప్రోలు మండలాల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా పోలీస్ శాఖ సిబ్బంది ఆయన ను కలసి సాదర స్వాగతం పలికి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ ఓటర్ లిస్టులో పేర్లను తనిఖీ చేసుకోవాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషన్ వారు ప్రకటించిన ఫైనల్ ఓటర్ లిస్టులు వేమూరు నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్ ఇన్చార్జిలకు అందించడం జరిగింది. క్లస్టర్ ఇంచార్జ్,యూనిట్ ఇన్చార్జిలను మరియు బూత్ ఇన్చార్జిలు కూర్చోబెట్టు కొని పాత ఓటర్ లిస్టు మరియు కొత్త ఓటర్ లిస్టు రెండు పక్క పక్కన పెట్టుకొని మార్పులు చేర్పులు ఏమి జరిగింది అనేది నోట్ చేసుకోవాలన్నారు.మీ బూత్ లో కొత్త ఓట్లు ఎన్ని వచ్చాయి,ఎన్ని ఓట్లు తొలగించ బడ్డాయి. అనే డేటా మీ దగ్గర పెట్టుకోవాలన్నారు.మన వాళ్ళ ఓట్లు ఏదైనా డిలీట్ అయితే వెంటనే ఫారం 6 దరఖాస్తు ను పూర్తి చేసి రెవెన్యూ కార్యాలయంలో అందించాలని సాయిబాబా తెలిపారు.

## మట్టి ఖర్చులకు రూ.10 వేలు నగదు అందజేత



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని బోరమాదిగపల్లిలో వైకాపా నాయ కుడు కారుమూరి ప్రకాశం మృతిపట్ల నివాళులర్పించి, మట్టి ఖర్చుల నిమిత్తం రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణరావు సమకూర్చిన రూ.10 వేలు గురువారం రమణరావు సోదరుడు మోపిదేవి హరినాథ్‌బాబు, ఎంపీపీ చిం తల శ్రీకృష్ణయ్య, గ్రామ సర్పంచ్ చం దోలు దేవదాసులు ఆయన కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు.

# ఓటు విలువ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ఓటు విలువ ప్రతి ఒక్కరు తెలుసుకొని దానిని సద్వినియోగం చేసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని మండల తాసిల్దార్ మల్లికార్జున రావు కోరారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కార్యాలయం ఆవరణలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ దుర్వినియోగం జరగకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క ఓటరు భారతదేశ సార్వభౌమ అధికారాన్ని, ప్రజాస్వామ్య పరిరక్షణ నష్టపోకుండా ప్రతి ఒక్క ఓటరు కులమతాలకు, అతీతంగా ఓటు హక్కును వినియోగించుకుని, ఓటు సామాన్యుడి ఆయుధమని తమ ఓటు ద్వారా దేశ అభ్యున్నతికి పాటుపడాలని ఆయన కోరారు. భారతరాజ్యాంగం సార్వత్రిక వయోజన ఓటు హక్కును 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి కల్పించి ప్రజాస్వామ్యంలో భాగం చేసిందన్నారు.అనంతరం



కార్యక్రమానికి హాజరైన ఓటర్ల చేత భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య, సాంప్రదాయాలను, స్వేచ్ఛత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం, భాషా, వర్గం ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.విజయ సారధి,ఇంఛార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.రాంబాబు, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# దైవ కార్యక్రమం అంటే ఎంతో ఇష్టం..

బాపట్ల, మేజర్‌న్యూస్: దైవ కార్యక్రమాలు అంటే తనకు ఎంతో ఇష్టమని ప్రముఖ పారిశ్రామిక ఆర్మీ విజయ్ అన్నారు. మండల పరిధిలోని పేరలి - బక్కవారిపాలెం గ్రామంలో చర్చి ప్రతిష్ఠ మహొత్సవంలో పాల్గొని సంఘమునకు 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆర్మీ విజయ్ మాట్లాడుతూ గ్రామంలో చర్చి నిర్మాణాన్ని సంఘ సభ్యులు అందరూ సమిష్టిగా కలిసి నిర్మించుకోవడం ఆనందదాయకం అన్నారు. తనవంతుగా ఈ సాయాన్ని అందించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఏసుక్రీస్తు చూపిన మార్గం సమాజం లోని ప్రతి ఒక్కరు అనుసరిస్తే గ్రామాలు సస్యశ్యామలంగా, ప్రేమానురాగాలతో ఉంటాయన్నారు. బాపట్ల నియోజకవర్గం లో ఇప్పటికే ఎందరో పేదలకు సేవా కార్యక్రమాలు చేశానన్నారు. తనకు గొప్పలు చెప్పుకోవడం కంటే ఆపదలో సాయం చేయడమే అలవాటుగా మారిందన్నారు. అనంతరం మంచి మనసుతో చర్చ్ నిర్మాణానికి ఆర్థిక సాయం



చేసిన ఆర్మీ విజయ్ ని సంఘ పెద్దలందరూ కలిసి సన్మానించారు. ఆర్మీ విజయ్ భవిష్యత్తులో సామాజికంగా, రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగాలని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. భవిష్యత్తులో ఆయనకు ఎల్లవేళలా అండగా ఉంటామని స్థానిక యువత మహిళలు సంఘ సభ్యులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, ఆర్మీ విజయ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసికోవాలి



నగరం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసికోవాలని మండల తహశీల్దారు ఎం. ప్రమీల అన్నారు. గురువారం స్థానిక మండల తహశీల్దారు కార్యాలయం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. అక్కడ తహశీల్దారు ప్రమీల ఓటర్లు, రెవెన్యూ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం.

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం 2024(నేషనల్ ఓటర్స్ డే)ను పురస్కరించుకొని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భారత రాజ్యాంగ ఔన్నత్యం పై గురువారం వ్యాస రచన పోటీలు మరియు పలు రాజ్యాంగ పీఠిక ల విశేషాలపై విద్యార్థులకు గల అవగాహనను మదింపు చేసేందుకు నిర్దేశించిన క్విజ్ కార్యక్రమం వారి,వారి తరగతి గదులలో ఉన్న ఇంటర్ ఆక్టివ్ పానెల్ బోర్డులపై నిర్వహించబడింది.పాఠశాల ప్రధానోపాధ్యాయుని కే అరుణ కుమారి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ఓటు హక్కు పవిత్రత మరియు మన రాజ్యాంగ విశిష్టతలు,రేపటి పౌరులైన విద్యార్థులలో సరి అయిన రీతిలో స్ఫూర్తిని కలిగించటానికి జాతీయ ఓటర్ల దినోత్సవం కు చెందిన కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జరిగిన క్విజ్ కార్యక్రమానికి క్విజ్ మాస్టర్లు గ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు షేక్ సుభాని,గుర్రం మురళీ




మోహన్ లు వ్యవహరించారు.కార్యక్రమం కోఆర్డినేటర్ గా కే.శివరామకృష్ణ సహకరించారు.క్విజ్ విజేతలుగా ప్రథమ స్థానంలో వి భాగ్యశ్రీ,వి అంజు,షేక్ ఇశ్రా,ద్వితీయ స్థానంలో డి.సురేష్,ఎల్ గణేష్,సిహెచ్ అఖిల్ నిలిచారు. క్విజ్ ప్రశ్నలు రూపకల్పనలో రెడ్డి సుధాకర్,ఎస్టేట్ బాబు,కె కుటుంబ రావు,పి శైలజ,జి ఆశాలత తదితరులు పాల్గొన్నారు. విజేతలకు శుక్రవారం జరిగే రిపబ్లిక్ దినోత్సవ(పాఠశాల) వేడుకలలో బహుమతులు అందజేయబడతాయని వారు తెలిపారు.

## వి హెచ్ పి ఆత్మీయ అభినందన సభ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ ఆత్మీయ అభినందన సభ బాపట్ల క్షీర భావ్నారాయణ స్వామి గుడి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అయోధ్య అక్షింతల వృద్ధి చేయడం నుండి అన్ని గ్రామాలకు, వార్డులకు,గడప గడప కూ పంచడానికి నిర్విరామంగా,అకుంఠిత దీక్షతో ప్రతిఫలాపేక్ష లేకుండా కృషి చేసి బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వాడవాడలా పెద్ద పండుగ వాతావరణాన్ని, కోలాహలాన్ని, వైభవాన్ని, కన్నుల పండువ గా చూసే భాగ్యాన్ని,చేసే అవకాశాన్ని కల్పించిన కమిటీ వారికి,అన్ని ప్రాంతాల లో మేళ తాలలతో,శోభాయాత్ర లతో, కోలాటాలతో,అన్నదానాలతో కార్యక్రమాన్ని రక్తి కట్టించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతాభినందలు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో బెజవాడ వెంక టేశ్వర్లు,పేరాల. శేషగిరిరావు,సింగారావు,శివన్నారాయణ, మద్దుల వెంకటే శ్వర్లు, నాళం నరేష్, విచారపు మునఘశ్వర రావు,బండ్రెడ్డి రజని,ఓగిరాల శైలజ, గృహలక్ష్మి, లక్ష్మీ సామ్రాజ్యం పాల్గొన్నారు.

# ఏపీకాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలరెడ్డి సభకు తరలిరావాలి

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పిసిసి అధ్యక్షురాలుగా బాధ్యత చేపట్టిన తర్వాత తొలిసారిగా గుంటూరు జిల్లా పర్యటన కు వస్తున్న కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తాడికొండ వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గురువారం వేమూరు మండలం చావలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలుగా వైయస్ షర్మిలా రెడ్డి గుంటూరు జిల్లా పర్యటన శుక్రవారం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.బాపట్ల పార్లమెంటు పరిధిలోని వేమూరు,రేపల్లె,బాపట్ల నియోజకవర్గాల నుండి పార్టీ శ్రేణులు భారీగ కార్ల ర్యాలీ తో షర్మిల పర్యటనకు బయలుదేరుతున్నట్టు వెంకటేశ్వరావు తెలియజేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు గుంటూరు



కార్యక్రమాని కి రావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో భట్టిప్రోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిజాంపట్నం ఏడుకొండలు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రవల్లిక,వేమూరు మండల పార్టీ అధ్యక్షులు పాములపాటి మూర్తి,చుండూరు మండల పార్టీ అధ్యక్షులు చుండురు రామారావు,అమృతలూరు మండల పార్టీ అధ్యక్షుడు దేవరపల్లి అంబేద్కర్,భట్టిప్రోలు టౌన్ ప్రెసిడెంట్ గౌస్ బేగ్,బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బేతాళ వీరయ్య,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి






**మొదటి పేజీ తరువాయి** భారీ బెలూన్ ఎగురవేశారు. అనంతరం ఓటు ప్రాధాన్యాన్ని తెలియజేసేలా ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన నాలుగు ప్రత్యేక స్టాల్స్‌ను కలెక్టర్ వీక్షించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, ఇతర ప్రముఖులు కూడా వీటిని వీక్షించి సెల్ఫీ పాయింట్లో ఫోటో అనంతరం ఈ ఏడాది 'ఓటు వేయడం లాంటిది మరొకటి లేదు నేను తప్పకుండా ఓటు వేస్తాను' అనే ఇతివృత్తంతో స్పందన హాలులో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ మన పాలకులను ఓటు ద్వారా మనమే ఎన్నుకునే హక్కును రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు. బుల్లెట్ కంటే బ్యాలెట్ అత్యంత శక్తిమంత మైనదని ఆమె చెప్పారు. అందుకే ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల గుణగణాలను తెలుసుకుని సమర్థులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. హక్కుగా వచ్చిన ఓటును వినియోగించుకోవాల్సిన బాధ్యత కూడా ఓటర్లపై ఉందని చెప్పారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏ పార్టీతోనూ, ఏ ప్రభుత్వంతోనూ సంబంధం లేకుండా పని చేస్తున్న అత్యంత విశ్వసనీయ సంస్థగా ప్రపంచంలోనే భారత ఎన్నికల సంఘానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఓటర్లందరూ తమ హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా పట్టణ ప్రాంత ఓటర్లు మరింతగా ముందుకు రావాలని ఆయన కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. శ్యాంబాబు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ బాధ్యత నిర్వర్తించాలని చెప్పారు. అదే విధంగా ప్రతి ఓటరు తమ ఓటును నమ్ముకుని ఉన్నతమైన సమాజం నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఏ.ఎస్.పి నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవడానికి అవసరమైన ఏర్పాట్లను రెవెన్యూ విభాగంతో కలిసి పోలీసు యంత్రాంగం చేస్తోందన్నారు. ఓటర్లందరూ నిర్భయంగా ఓటు వేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఓటుకు ఉన్న ప్రాధాన్యం, వినియోగించుకోవాల్సిన అవసరంపై సీనియర్ సిటిజన్, ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ ఎం.నాగేశ్వరరావు, తొలిసారి ఓటు వేయబోతున్న ట్రిపుల్ ఐ.టి. విద్యార్థి గౌతమ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థిని వెంకటేశ్వరి, ట్రాన్స్ జెండర్ ప్రియాంక, సీనియర్ రైతు నంజుండప్ప, మెప్మా నుంచి పొదుపు సంఘం మహిళ ఝాన్సీ లక్ష్మి ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను వేదిక పైనుంచి పంచుకున్నారు. ఓటుహక్కు వచ్చినప్పటి నుంచీ ప్రతిసారీ ఓటేస్తున్న సీనియర్ సిటిజన్లు అయిన ట్రెజరీ డిపార్ట్ మెంట్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టరు పి.హనుమంతరావు, సి.ఎస్.ఆర్. శర్మ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సి.వి.ఎల్.సుబ్రమణ్యం, రిటైర్డ్ తహశీల్దార్ సి.హెచ్. రంగనాథం, రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి.నరసింహారావు (ఒంగోలు)లను కలెక్టర్, ఇతర అతిథులు ఈ సందర్భంగా సన్మానించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఉత్తమ పనితీరు కనపరచిన దర్శి ఈ.ఆర్.ఓగా ఉన్న ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు, మరో పది మంది బి.ఎల్.ఓ.లకు కూడా ఈ సందర్భంగా సన్మానం చేశారు. ఓటు హక్కు వినియోగంపై ప్రజలలో అవగాహన పెంచే ఇతివృత్తంతో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలైన ఎస్.సుజాత, ఆర్. రత్నకుమారి, ఎం.అంకాళమ్మతో పాటు పాల్గొన్న వారందరికీ ఈ కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేశారు. ఓటు వినియోగంపై నిర్వహించిన ర్యాలీలో డి.ఎస్. మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ బి.కళ్యాణి, పి.డి. ధనుంజయరావు, ఉపాధ్యాయులు, 300 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, స్వీప్ కార్యక్రమాల నోడల్ ఆఫీసర్ రవి, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మా పి.డి. రవికుమార్, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, దివ్యాంగ సంక్షేమ శాఖ సహాయక సంచాలకులు జి.అర్చన, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, ఏ.ఎల్.ఎస్. కో-ఆర్డినేటర్ వి.సుబ్బారావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆసరా కాదు.. అక్కచెల్లెమ్మలకు టోకరా

**మొదటి పేజీ తరువాయి** వ్యవస్థను కూకటివేళ్లతో పెకలిస్తున్న జగన్ రెడ్డి ఆసరా పేరుతో తానేదో పొదుపు సంఘాలను ఉద్ధరించేస్తున్నట్టు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే అన్నారు.రాష్ట్రంలో కోటీ 14 లక్షల మంది డ్వాక్రా మహిళలుంటే 79 లక్షల మందికే అసరా అంటూ, సకాలంలో డ్వాక్రా రుణాలు చెల్లించిన 75% మందికి టోకరా వేయడం.. మోసం చేయడం కాదా అన్నారు. చంద్రన్న హయాంలో పొదుపు మహిళలకు సున్నా వడ్డీ రూ.5 లక్షల వరకు వర్తింపజేశారని, జగన్మోహన్ రెడ్డి మాత్రం అధికారంలోకి వస్తే రూ.10 లక్షలకు పెంచుతానని నమ్మించి తీరా అధికారంలోకి రాగానే రూ.3 లక్షలకు కుదించడం మహిళలను మోసం చేయడం కాదా అన్నారు.రూ.3 లక్షలకు కూడా సున్నా వడ్డీ కేంద్రమే భరిస్తోంది తప్ప.. జగన్ రెడ్డి ఇచ్చిందేంటి అని అన్నారు.

వృద్ధాప్యంలో ఆదుకుంటాయని డ్వాక్రా మహిళలు దాచుకున్న రూ.2,118 కోట్ల అభయహస్తం నిధులు దారి మళ్లించడమే మహిళా సంక్షేమమా అన్నారు.ఉన్నతి పథకంతో ఎస్సీ, ఎస్టీ మహిళలకు చంద్రబాబు రూ.800 కోట్లిస్తే.. జగన్ రెడ్డి పథకాన్ని రద్దు చేశాడన్నారు. 45 ఏళ్లకే పెన్షన్ పేరుతో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నాలుక మడతేసి చేయూత అంటూ దగా చేశాడని,రూ.1.80 లక్షలు అందాల్సిన సాయానికి గండికొట్టాడన్నారు. నిత్యావసరాల ధరలు, అప్పులు, పన్నులు, ఛార్జీలతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని పక్కాగా అమలు చేసిందన్నారు. 85 లక్షల డ్వాక్రా మహిళలకు మూడు విడతల్లో ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.8,500 కోట్ల రుణాలు మాఫీ చేశారన్నారు. అందరికీ సమన్యాయం చేయాలనే లక్ష్యంతో పసుపు కుంకుమ పేరుతో కింద 2018-19లో రూ.10 వేల కోట్లు చెల్లించారని,వడ్డీ రాయితీ కింద రూ.2,514 కోట్లు చెల్లించాం అన్నారు. అయినా టీడీపీ రుణమాఫీ చేయలేదంటూ జగన్ రెడ్డి ప్రచారం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మహిళలు సాగిస్తున్న ప్రగతి పథానికి తెలుగుదేశం ప్రభుత్వం వేసిన పునాదులే కారణం అన్నారు. మహిళలకు ఆస్తిహక్కు, రాజకీయంగా 9% రిజర్వేషన్లు, స్త్రీ అభ్యున్నతికి పద్మావతీ మహిళా వర్సిటీ ఏర్పాటు, స్థానిక సంస్థలు, కళాశాలలు, ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్లు అమలు చేసింది తెలుగుదేశమే అన్నారు.

డ్వాక్రా వ్యవస్థ ఏర్పాటుతో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా.. ఎప్పుడూ ఎవరూ ఊహించని విధంగా అంతర్జాతీయ వేదికలపై మహిళల్ని నిలబెట్టిన ఘనత చంద్రబాబుదే అన్నారు. దేశంలోనే తొలిసారిగా దళిత మహిళకు స్పీకర్ పదవి మహిళా కండెక్టర్ నియామకం దీపం పథకం కింద 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు మహిళల పేరు మీదనే ఇళ్ల పట్టాలు- భూముల కొనుగోలు, డ్వాక్రా మహిలకు రైతు బజార్లు, ఇసుక ర్యాంపుల నిర్వహణ బాధ్యతలతో మహిళా శక్తిని గుర్తించామన్నారు.

**మహిళా ద్రోహి జగన్‌రెడ్డి**

మద్య నిషేధమని మహిళల ఓట్లు వేయించుకుని పిచ్చి మద్యంతో మాంగళ్యాలు తెంచడమే మహిళోద్ధారణా అని ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించారు. డ్వాక్రా నిర్వీర్యం చేశారు స్త్రీ నిధి, ఉన్నతి రద్దు చేశారు. ఎన్టీఆర్ బేబీ కిట్లు, తల్లీబిడ్డా ఎక్స్ ప్రెస్, దీపం పథకాలు నాశనం చేశాడు. బాలింతలకు రూ.5 వేలు నిలిపివేశాడు. పెళ్లి కానుక పథకాన్ని రద్దు చేసి, కళ్యాణ మిత్రల్ని రోడ్డున పడేశాడన్నారు. అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, గోపాల మిత్రలు రద్దు కల్యాణమిత్ర, బీమామిత్ర, పశుమిత్రలుగా పని చేస్తున్న7000 మందికి పైగా సిబ్బందిని విధుల నుంచి తొలగించారాన్నరు. గంజాయి, మాదక ద్రవ్యాలకు అడ్డాగా ఏపీని మార్చారని అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్ రాష్ట్రం మారిందన్నారు.

## ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

### రోడ్డు భద్రతా మాసోత్సవాల 'వాక్ థాన్' ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. 'రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుంచి అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన 'వాక్ థాన్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలలో రహదారుల భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19 తేదీ వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటిలో భాగంగా పలు అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. జరిగిన ప్రతి ప్రమాదాన్ని ఫోటోలు తీసి ఐర్యాడ్ యాప్లో నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై విశ్లేషించి, ఆర్అండ్‌బి, పోలీసు శాఖలు సమన్వయంతో అదే ప్రాంతంలో మళ్లీ ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతి నెలా జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం సంబంధిత శాఖలతో నిర్వహించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి ప్రమాదాలను నివారించడంలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ మాసోత్సవాలు నిర్వహించి ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టరు శౌర్య మన్ పటేల్, ఉప రవాణా కమిషనరు ఆర్. సుశీల, రిమ్స్ సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమలో తిరగని ఫ్యాన్ రెక్కలు

**మొదటి పేజీ తరువాయి** ద్వితీయశ్రేణి నాయకులతో పాటు గత ఎన్నికల్లో వైకాపా విజయానికి కృషిచేసిన వారు భారీగా టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈక్రమంలో టిడిపి నేతలతో టచ్‌లోకి వెళ్లి ముహూర్తం ఏర్పాటు చేసుకొని ఒకొక్కరిగా చేరుతున్నారు. మూడు నియోజవర్గాలలో వైకాపాకు ఎదురుగాలి వీస్తుందని సర్వేల ద్వారా గ్రహించిన వైకాపా అధిష్టానం అభ్యర్థులను మార్చుకోవాల్సిన పరిస్థితి నెలకొనింది. అందులో భాగంగా యరగొండపాలెం ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కొండపికి పంపడం, మార్కాపురంలో ఎవరు పోటీ చేయాలనేదానిపై ఇప్పటి వరకు సిట్టింగ్ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి స్థానంలో కొత్తవారి కోసం వెతుకులాట జరుగుతుంది. ఇదే సమయంలో గిద్దలూరులోను పార్టీ గెలిచే పరిస్థితులు లేకపోవడంతో పరిస్థితిని గ్రహించిన సిట్టింగ్ ఎమ్మెల్యే అన్న రాంబాబు పోటీకి దూరంగా ఉన్నారనే ప్రచారం జరుగుతుంది. దానిని నిజం చేసేలా ఇప్పటి వరకు గిద్దలూరు నుంచి పోటీచేసే అభ్యర్థి విషయంలో వైకాపా మల్లగుల్లాలు పడుతుంది. నేతలను మార్చినప్పటికీ గెలుపు అవకాశాలు ఏ మాత్రం లేకపోవడంతో మార్పుతో ప్రయోజనం కనిపించడం లేదనే భావన వైకాపా క్యాడర్‌లో నెలకొంది.

## ఏపి ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజిల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్సీ శ్రీకాంత్



కందుకూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ ల మేనేజిమెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యులు డా.కంచర్ల శ్రీకాంత్ ఎంపికైనారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికలలో తన మీద నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ అసోసియేషన్ నందు 300 పైగా కాలేజీలు సభ్యత్వం కలిగి ఉన్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్య ప్రమాణాలు మరియు విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించడం లో సూచనలు సలహాలు అందిస్తోంది అని , ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్య సమస్యల మీద కూడా ప్రభుత్వంతో సమన్వయకర్తగా అసోసియేషన్ ఉంటుంది అని తెలిపారు. ఈ పదవి ద్వారా తన మీద మరింత బాధ్యత పెరిగిందని సభ్యుల అందరి సలహాలు సూచనలు తో ఆంధ్ర ప్రదేశ్ నందు ఇంజనీరింగ్ విద్య వృద్ధికి కృషి చేస్తా అని కంచర్ల శ్రీకాంత్ తెలిపారు

## దశదిన కర్మల్లో దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ శాసన సభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ గురువారం ఒంగోలులో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 22వ డివిజన్‌లో కీ.శే గుర్రం ప్రసాద్ కుటుంబ సభ్యులని పరామర్శించారు. అనంతరం 25వ డివిజన్ నందు కీ.శే బాలినేని విజయలక్ష్మి దశదిన కర్మలో పాల్గొని అనంతరం 31వ డివిజన్ నందు కీ.శే తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులర్పించారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

## అఖిల జన ఓటు హక్కు ప్రదాత అంబేద్కర్

### దళిత నేత చప్పిడి వెంగళరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కులం - మతం, ధనిక - పేద తారతమ్యం లేకుండా, వయోజనులైన స్త్రీ, పురుషులందరికీ ఓటు హక్కును కల్పించిన మహోన్నతుడు అంబేద్కర్ అని దళిత సంఘాల జాతీయ సమన్వయ కమిటీ నాయకుడు చప్పిడి వెంగళరావు అన్నారు. జనవరి 25, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలులోని దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కీర్తించారు. ఈ కార్యక్రమంలో వెంగళరావు మాట్లాడుతూ ఇండియాకు స్వాతంత్రం వచ్చి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఓటు ఉండేలా రాజ్యాంగాన్ని రూపొందించాక, బ్రిటన్ పాలకుల్లోనూ పరివర్తన వచ్చిందన్నారు. మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు తానికొండ ఆనంద్, బొమ్మల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును అవగాహన కలిగి వుండాలి



నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో ఓటు హక్కుపై పూర్తి అవగాహన కలిగి వుండాలని, యువత బాధ్యతగా ఓటు కోసం దరఖాస్తు చేసికోవాలని మండల డిప్యూటీ తహశీల్దారు ఎం. శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో పొలిటికల్ సైన్స్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంవి శివయ్య, రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకుడు ఎస్‌కె మస్తాన్, గోపికృష్ణ, కామేష్, అనిల్‌బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ సమయంలో ఉత్తమ అవార్డు సాధించిన ఆర్డిఓ



రేపల్లె మేజర్‌న్యూస్: రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణి గా బి.ఎస్.హెలీ షారోన్ బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే ఉత్తమ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి (ఈ. ఆర్.ఓ.)గా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదగా గురువారం అవార్డ్ ను అందుకు న్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ అవా ర్డును ఆర్డీవోకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలం లో మొదటి అవార్డు రావడం చాలా ఆనందదాయకంగా ఉందని ఆమె తెలిపారు. రానున్న కాలంలో విధి నిర్వహణలో ఇంకా చురుకుగా పాల్గొని పేదలకు సేవ చేయడానికి ముందుంటానని ఆమె తెలిపారు.

## భట్టిప్రోలు పిఎసిఎస్ లో అందుబాటులో జనరిక్ మందులు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ప్రధానమంత్రి జనరిక్ మందులు షాపును గురువారం కో-ఆపరేటివ్ సొసైటీ అధికారులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సహాయ అధికారి శ్రీ కె.వి. రామారావు ప్రారంభించి మాట్లాడుతూ రైతులకు కావలసిన మందులు సొసైటీలో అతి తక్కువలో అందుబాటులో ఉంటాయన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో డి సి ఓ,సి ఎస్ ఆర్ లు మరక రవికుమార్,భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్పర్సన్ గుమ్మడి సాంబశివరావు,సొసైటీ సభ్యులు కుక్కల వీర రాఘవయ్య(పండు),జీడీసీసీ బ్యాంక్ భట్టిప్రోలు బ్రాంచ్ మేనేజర్ ఎస్ అరుణ, సూపర్వైజర్ డివిటిఎస్ ప్రసాద్,సొసైటీ సీఈవో వేములపల్లి శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయి

రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థుల విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తద్వారా మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని మోర్లవారి పాలెం సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమ శేఖర్ సూచించారు. గురువారం స్థానిక భాష్యం స్కూల్ నందు జరిగిన స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని క్రీడలను ప్రారంభించి అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమన్నారు. ఆటలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని, స్కూల్ యాజమాన్యం విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారి



అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. భాష్యం స్కూల్ ప్రినిపల్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ వాటిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారు విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం స్కూల్ యాజమాన్యం సర్పంచ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యముములో భాష్యం స్కూల్ అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్దులు, వారి తల్లదండ్రులు పాల్గొన్నారు.

## బాపట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రధాన పాత్ర వహిస్తాయని ఊరూరా జన విజ్ఞానం వేదిక రాష్ట్ర నాయకులు కోటా వెంకటేశ్వర రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా గురువారం బాపట్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రజాస్వామ్యంలో- ఎన్నికలు ఓటర్ చైతన్యం అవగాహన సదస్సు ఆ కళాశాల వైస్- ప్రిన్సిపాల్‌ఎస్.కె అబ్దుల్ కలాంఅధ్యక్ష వహించి ఓటర్ ప్రాముఖ్యత వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తాఇవ్వకుండా ప్రజలకు మేలు చేసే నాయకులను తమ ఓట్ల ద్వారా ఎన్నుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటరు చైతన్యంగా ఉండి అందరూ ఎన్నికల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల చేత ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని రాజనీతి శాస్త్రం అధ్యాపకురాలు ఎం నైమిష ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందిస్తాం

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల క్రీడాకారులకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందిస్తామని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. గురువారం ఈ కళాశాల విద్యార్థులు ఈ నెల 23, 24 తేదీల్లో గుంటూరు జిల్లా, ముప్పాళ్ళలోని ధనలక్ష్మి కాలేజ్ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో నిర్వహించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పురుషుల ఆటల పోటీల్లో ప్రథమ బహుమతి పొందాం`న్నారు. ఈ నెల 24న ఖాజీపాలెం కెవిఆర్ & ఎంకెఆర్ కాలేజిలో నిర్వహించిన క్రాస్ కంట్రీ 10 కిమీ రన్నింగ్ ఈవెంట్‌లో పురుషులు ద్వితీయ బహుమతి, స్త్రీలు తృతీయ బహుమతి పొందాన్నారు. ఆరుగురు విద్యార్థులు ఆల్ ఇండియా ఇం టర్ యూనివర్శిటీకి ఎంపికైన విద్యార్థులను ప్రత్యేక బహు మతులతో బుచ్చయ్య చౌదరి సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్



డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ ఆటల ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలున్నందున క్రీడాకారులను కళాశాల ఎప్పుడూ ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకర్‌రావు, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ వి. సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెసర్లంక జెడ్ పి హెచ్ స్కూల్ లో టాబ్స్ పంపిణీ

భట్టిప్రోలు, మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలోని జడ్పీహెచ్ స్కూల్లో ట్యాబ్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి,జెడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే మహబూబ్ భాషా అధ్యక్షత వహించారు.ఎంపీపీ మాట్లాడుతూ ఈ టాబ్స్ వలన మంచి జ్ఞానం కలుగుతుందన్నారు.పోటీ పరీక్షలకు దోహదపడుతుందని,పెద్ద చదువులు చదువుటకు ఈ ట్యాబ్స్ ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు.జడ్పిటిసి మాట్లాడుతూ మంచి ఉద్యోగాలు రావడానికి,మంచి భవిష్యత్తు లో ఉండటానికి ఈ టాప్స్ ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి



పేద పిల్లలకు చదువుల్లో గొప్ప విజ్ఞానవంతులుగా తీర్చిద్దాలని రూ 32 వేల విలువ కలిగిన ట్యాబ్ లను ఉచితంగా అందించారన్నారు.ఈ సందర్భంగా సీఎంకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ వేములపల్లి వెంకటేశ్వరరావు,ఎంపీటీసీ నన్నే పాముల చంటి,దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీదుల బాలాజీ, ఎంఈఓ దేవరాజ్ లు పాల్గొన్నారు.

## పాఠశాలకు కూలర్ బహూకరణ



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న ఇ. నెహ్రూ పాఠశాలకు రూ.10 వేల విలువగల ఓల్టాస్ కూలర్ ను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ పాఠశాల అవసరతలను గుర్తించి సాయం చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. బదరీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జమీర్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



రేపల్లె మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు 25 వ వార్డు ఇంచార్జ్ షేక్ జమీర్ జన్మదిన పురసరించుకుని గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు అనంతరం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఈవూరి గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, సమక్షంలో కేక్ కట్ చేశారు. జమీర్ కు పట్టణ పర ప్రముఖులు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటు హక్కు కల్పించాలని పోరాటం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

బాపట్ల,మేజర్‌న్యూస్: నేషనల్ ఓటర్ డేను బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు గడ్డం ఏలియ పాల్గొని ఓటు యొక్క గొప్పతనాన్ని ఆవశ్యకతను వివరించటం జరిగిందిలి.1930-1932 లిసంవత్సరంలో జరిగిన లండన్ రౌండ్ సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాల్గొని అప్పటి బ్రిటిష్ ప్రధాని మెక్ డోనాల్డ్ అధ్యక్షత జరిగిన సమావేశంలో భారతదేశంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి నేషనల్ ఓటర్ డే ను జరుపుతున్న ప్రభుత్వాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరించుకపోవడం దుర్మార్గమైన చర్యని గడ్డం ఏలియా అన్నారులి బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకొస్తే ఓటు విలువను గొప్పతనాన్ని ఆవశ్యకతను పాఠ్య పుస్తకాల్లో ప్రవేశపెడతా మ



ని చెప్పారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చెర వినయ్ రాజు, బాపట్ల రూరల్ అధ్యక్షులు లచ్చి చిరంజీవి, అంబద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గుద్దే రాజారావు, మేరు గా ప్రేమయ్య, భాస్కరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇతర దేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఎన్నో అవకాశాలున్నాయి



నగరం, మేజర్‌న్యూస్: డిగ్రీ, పీజీ అనంతరం విద్యార్థులకు యుఎస్ఏ, యూకే, కెనడాలాంటి దేశాల్లో మంచి ఉన్నత విద్య అభ్యసించేందుకు స్కాలర్‌షిప్‌తో కూడిన ఎన్నో అవకాశాలున్నాయని వెంచూర గ్లోబల్ ఓవర్‌సీస్ ఎడ్యుకేషనల్ మేనేజింగ్ పార్టనర్ జె. సురేంద్రబాబు అన్నారు. గురువారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో కన్సల్టెన్సీ వారు విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై పలు సూచనలు చేశారు. ముఖ్య అతిథి చావా బుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు జిఆర్ఇ, టోఫెల్, ఐఇఎల్‌టిఎస్ వంటి పరీక్షలపై అవగాహన కల్పించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణను వారు సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలనా అధికారి మాగంటి సుధాకరరావు, ఐక్యుఏసి కార్యదర్శి ఆర్. ప్రసన్నబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జయహో బిసి తెలుగుదేశం పార్టీకి బీసీలు అండదండ



కురిచేడు, మేజర్‌న్యూస్: ఒక్కసారి ఒక్కసారి అంటూ ప్రజల్లోకి వచ్చిన వైయస్సార్ పార్టీ బీసీలకు చేసింది ఏమీ లేదు. బిసి కార్పొరేషన్ లోన్స్ వృత్తి లోన్స్ ఏమీ లేవు మనము మనందరం తెలుగుదేశం పార్టీకి గెలిపించాలని కోరుకుంటూ ఇట్లు ప్రధాన కార్యదర్శి గంధం గురునాథం ఒంగోలు జిల్లా పార్లమెంటు మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి అస్సాంబియా, బాలయ్య, తిరుపతయ్య, సుభాని, దాదాసాహెబ్, మస్తాన్, తిరుపతయ్య, బిక్షాలు, చామంతి, శీను, జోగయ్య, వెంకటేష్, బిసి నాయకులు, మండలంలో నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, కోటిలింగం, శేషయ్య, మొగల్ మస్తాన్వలి, కాట్రాజ్, వెంగయ్య, శంకర్, పెద్దిరాజు, ఇజ్రాయిల్, రాముడు, సామేలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు. ఈ మీటింగు కురిచేడులోని తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు జరిగినది.

## పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ట్యాబులను సర్పంచ్ షేక్ ఖాదరబుజ్జి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి కృషిచేస్తున్నారని అదేవిధంగా విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి సాంకేతికతను అందించాలని ట్యాబులు అందజేసి సాంకేతికంగా అభివృద్ధి చెంది రాణించే విధంగా కృషిచేస్తున్నారని విద్యార్థులు బాగాచదువుకుని ఉన్నతస్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బుజ్జి, పాఠశాల హెచ్‌యం శివప్రసాద్, ఉపాధ్యాయులు, పియంసి డి.తిరపతయ్య, రాజశేఖరరెడ్డి, రుసుంనాగూర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిరిజన సమాఖ్య మొబైల్ ఆధార్ నమోదు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యానాది (గిరిజన )సమాఖ్య రాష్ట్ర నాయకులు అద్దంకి అంకారావు ఆధ్వర్యంలో చీరాల, వేటపాలెం మండలాలలో గత 30 రోజులనుండి ఐ.టి.డి.ఏ నెల్లూరు వారి సహాయ సహకారాలతో మొబైల్ ఆధార్ సెంటర్ జరుగుతున్నది. ఇప్పటివరకు సుమారు 350 మందికి ఆధార్ చేయటం జరిగింది. గురువారం వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధి లోని జగన్నాధపురం గిరిజన కాలనీలో జరగుతున్న ఆధార్ సెంటర్‌ను బాపట్ల జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సందర్శించటం జరిగింది. ఈ సందర్బంగా ఆధార్ నమోదు కోసం వచ్చిన ప్రజలతో డిటీడబ్ల్యూఓ మాట్లాడారు. ఈ ఆదార్ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి మీ పిల్లల్ని స్కూల్‌కి పంపాలని గిరిజన ప్రజలతో మాట్లాడటం జరిగింది. ఈకార్యక్ర మంలో డి.టీ.డబ్ల్యూ.ఓ అద్దంకి అంకారావు, గందల్లా నరేష్, సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు చేవూరి శివకోటి, సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు మొదలగువారు పాల్గొన్నారు.

# గ్రూపులు పక్కన పెడదాం... పార్టీ విజయానికి కృషి చేద్దాం

## మంత్రి ఆదిమూలపు సురేష్



టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండెపి నియోజకవర్గంలో ఆరు మండలాల్లోని వైకాపా లోని గ్రూపులన్నీ ప్రక్కన బెట్టి ప్రతి ఒక్కరు ఒక తాటిపై వచ్చి కొండెపిలో పార్టీ విజయానికి కృషి చేయాలని కొండెపి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. టంగుటూరులో గురువారం మండల వైకాపా పార్టీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల విస్తృతస్థాయి వైకాపా కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిగా ఉన్న తనను ప్రత్యేక పరిస్థితులలో ముఖ్యమంత్రి జగనన్న కొండపి సమన్వయకర్తగా పంపించారని తెలిపారు. ప్రజల తరఫున ప్రాతినిధ్య ఊహించుటకు నియోజకవర్గానికి ఒక సైనికుడుగా వచ్చానని తెలిపారు. టంగుటూరు మండలంలో ప్రతి నాయకుడిని కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. తామంతా ఒకే కుటుంబ సభ్యులమని అదే జగనన్న కుటుంబ సభ్యులు మనీ తెలిపారు. రానున్న రోజులలో వైకాపా ప్రభుత్వం 20 సంవత్సరాలు అధికారులు ఉంటం ఖాయమని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగనన్న రెండు లక్షల 51 వేల కోట్లు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి వేశారని తెలిపారు. వైకాపా పోరాటం పేదరికం మీదనని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని 70 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత జగనన్నకే దక్కిందని తెలిపారు. జగనన్న ద్వారానే అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాము ఎవరితోటి పొత్తు పెట్టుకోబోమని తాము ప్రజల తోటే పొత్తు పెట్టుకుంటామని తెలిపారు. తాను వలస పక్షిని ఆరోపించిన వారు జైలు పక్షి అవుతారని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు తనను చెత్త అని సంబోధించాడని తాను చెత్తో బంగారమో రానున్న రోజులలో కొండెపి లో నిరూపిస్తానని తెలిపారు. వైకాపా నాయకులంతా ఎక్కడ తగ్గేది లేదని అందరూ గ్రూపులను పక్కనపెట్టి కలిసికట్టుగా, సమిష్టిగా పనిచేసి జగనన్న పథకాలు ద్వారా, జగనన్న ప్రజా పాలన చూసి ప్రజలు తమకు ఓట్లు వేసి గెలిపించి మళ్లీ వైకాపా అధికారంలోకి రావడం ఖాయం అని తెలిపారు. తాను తిరిగి ఎమ్మెల్యేగా, మంత్రిగా మీ ముందుకు వచ్చి కొండెపి నియోజకవర్గ అభివృద్ధి ఏమిటో నిరూపించి చూపిస్తానని మంత్రి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేశ్వ రమ్మ, జడ్పిటిసి అరుణ, సర్పంచి బిల్లా ఝాన్సీ రాణి, మండల జెసియస్ కన్వీనర్ చింతలపల్లి హరిబాబు, నాయకులు పుట్టా వెంకట్రావు, ఆనం సత్య నారాయ ణరెడ్డి, సురేంద్ర, రామకృష్ణ, నియోజ కవర్గంలోని పలువురు నాయకులు తోపాటు మండల ంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ వైఫల్యమే మా బలం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి అమంచి స్వాములు(శ్రీనివాస రావు) నూతన నివాసం నుండి గురువారం జనసేన 'మహా పాదయాత్ర' పేరుతో స్వాములు జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో ర్యాలీ మధ్యాహ్నం 12గం.లకు బయలు దేరి పందిళ్ళ పల్లి మీదుగా వేటపాలెం కూడలి వద్ద చేరుకుంది. కూడలిలో ఉన్న బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్వాములు మూలమాల వేసి జై భీమ్, జై జై అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. తదుపరి దేశాయిపేట జనసేన కార్యాలయం చేరుకొని జనసేన కార్యాలయం వద్ద కార్యకర్తల సమావేశంతో ర్యాలీ ముగిసింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వం వైపల్యం చెందిందని జగన్ ప్రభుత్వం పై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, యువతకు ఉద్యగవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అందుకే జనసేన (మాకు) ఈ ఆదరణ లభించిందని రేపు జరిగే ఎలక్షన్ లో టిడిపి జనసేన భాగస్వ్యంలో సైకో ప్రభుత్వం కూలడం ఖాయం అని, చీరాల నియోజకవర్గంలో సీటు ఆశిస్తున్నట్లు అందుకే మా ర్యాలీ ఉద్దేశ్యంగా చెప్పారు. ఈ సందర్బంగా నా పిలుపును విని వచ్చి నాకు మద్దత్తు తెలుపుతున్న కార్యకర్తలకు, అభిమానులకు మీడియా మిత్రులకు ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడూరు శివరామ ప్రసాద్, అలా శ్రీధర్, అనుమకొండ కిషోర్, పాలవలస శ్రీనివాస రావు, పసుపులేటి సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులను కలిసిన వైసీపి ఇంచార్జి దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని వైసీపికి చెందిన ప్రజాప్రతినిధులను వైసీపి కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, యంపిపి దంతులూరి ప్రకాశం, మాజీ యంపిపి పోతు కొండారెడ్డి ,వైసీపి సీనియర్ నాయకులు రాజాల ఆదిరెడ్డిలను కలిసి పూల బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సంధర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ వైసీపి అధిష్టానం కనిగిరి నియోజకవర్గం ఇంఛార్జిగా తనను నియమించిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కనిగిరిలో వైసీపి విజయానికి సహకరించాలని కోరారు.అందరం కలిసికట్టుగా పనిచేసి సీఎం వైఎస్ జగమ్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తనను మిలో ఒకడిగా గుర్తించి నావెన్నంట నిలవాలని కోరారు. ఎంపిడివో కార్యాలయంలో వైసీపి ఇంఛార్జిగా నియమితులైన దద్దాల నారాయణను ఎంపిడిఓ జె.మల్లికార్జునరావు, కార్యాలయం సిబ్బంది శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జడ్పిటీసి మడతల కస్తూరిరెడ్డి, వైసీపి నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, ఎస్.మోహన్ రెడ్డి, కె.వెంకటరత్నం, కె.మోహన్ రావు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, రహీమ్ తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలకు గుర్తింపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు సాయంత్రం 4గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో విజయవాడ 'రాజ్ భవన్' నందు నిర్వహించబడు 'ఎట్ హోమ్-తేనేటి విందు' కార్యక్రమంలో వివిధ రంగాలలో విశేష ప్రతిభ చూపించిన ప్రముఖులు, రాజకీయ నేతలు ప్రత్యేక ఆహ్వానితులుగా గవర్నర్‌చే ఆహ్వానించ బడతారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి మన ప్రకాశం జిల్లా నుంచి 'స్వచ్ఛా గ్రహి'గా ఉత్తమ సేవలకు ఎంపిక కాబడిన సంతనూతలపాడు మండలము, సంతనూతలపాడు గ్రామానికి చెందిన ఏ.వెంకటసుబ్బయ్యకు జిల్లా పంచాయతీ అధికారి జివి నారాయణ రెడ్డి గుర్తింపు కార్డులు అందజేసి అభినందించారు. నేడు ఢిల్లీలో జాతీయ గణతంత్ర దినోత్సవం వేడుకలలో పాల్గొనేందుకు జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన తాటిపర్తి మెహన రావు దంపతులు, సంతనూతలపాడు పారిశుధ్య సిబ్బందికి జిల్లా పంచాయతీ అధికారి జివి నారాయణ రెడ్డి గుర్తింపు కార్డులు అందజేసి అభినందించటం జరిగింది. జివి నారాయణ రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వం చేపడుతున్న పలు ప్రతిష్టాత్మక పథకాల అమలుతోపాటు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతలో కూడా పారిశుధ్య కార్మికులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. అలాగే కరోనా కాలంలో కార్మికులు పడిన కష్టం వెలకట్టలేనిది అని అన్నారు.

## ఆకట్టుకున్న విద్యాధర రెడ్డి ప్రసంగం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి తనయుడు విద్యా దర్ రెడ్డి ప్రసంగం ప్రజలను ఆకట్టుకొంది. శివ ప్రసాద్ రెడ్డి రాజంపల్లి నుండి పులిపాడు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. గడియార స్థంభం సెంటర్‌లో గల వై.ఎస్. ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. విద్యాధర్‌రెడ్డి మాట్లాడుతూ మా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మా నాన్నను గెలిపించండి. అభివృద్ధి వైకాపా తోనే సాధ్యం అని అన్నారు. వైకాపానాయకులు ఆనం దం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి ఆయుష్మాన్ భారత్ అవార్డు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యరికార్డులను డిజిట లైజేషన్ చేయడానికి ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్న విషయము విధితమే. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్య వివరాలను ఈ హెల్త్ రికార్డుగా ఎలక్ట్రానిక్ రూపంలో భద్రపరచడం జరుగుతు న్నది. ప్రభుత్వ ఆసుపత్రులలో ఓపిల వద్ద రద్దీ తగ్గించడానికి స్కాన్ అండ్ షేర్ అనే పద్ధతి ద్వారా త్వరితగతిన ఓపి టికెట్లు ఎలక్ట్రానిక్ రూపంలో ఇచ్చే పద్ధతికి శ్రీకారం చుట్టారు. 2023వ సంవత్స రానికి జాతీయ స్థాయిలో ఆయుష్మాన్ భారత్ పథక నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ మూడోస్థానం లో నిలిచినది. రాష్ట్ర స్థాయిలో ఆయు ష్మాన్ భారత్ పథక నిర్వహణకు గాను రాష్ట్ర ప్రభు త్వం వారు ప్రభుత్వ ఆసుపత్రులకు అవార్డులు ప్రకటించడం జరిగినది. గిద్దలూరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసు పత్రికి జిల్లా స్థాయిలో స్కాన్ అండ్ షేర్ ను సమర్థవంతంగా చేసినందుకు అవా ర్డును ప్రకటించడం జరిగినది. ఒం గోలు లో జరగనున్న జిల్లా స్థాయి రిపబ్లిక్ డే వేడుకలలో ఈ అవార్డును ప్రభు త్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మన ఆత్మీయ డాక్టర్ అందు కోనున్నారు.

## టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

**- తుమ్మగుంటకు చెందిన 31 కుటుంబాలు చేరిక**

కనిగిరి, మేజర్‌న్యూస్: వైసీపి నుండి టీడిపి లోకి వలసలు కొనసాగుతున్నాయి. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో కనిగిరి మండలం తుమ్మగుంటకు కు చెందిన 31 కుటుంబాలు టీడీపి ఇంచార్జి డాక్టర్ ముక్కు



ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వైసీపి వీడి టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ టీడీపి హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా వైసీపిలో జరిగిన అభివృద్ధి సూన్యమని పేర్కొన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికి కుళాయి, ట్రిపుల్ ఐటి, నిమ్జ్, రైల్వే నిర్మాణం వంటి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వైసీపి పాలనలో నిత్యావసరాల ధరలు, విద్యుత్, ఆర్టీసి చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని చెప్పారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో టీడీపిని ఆదరించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఈర్ల వెంకటేశ్వర్లు, ఈర్ల శ్రీను, ఇండ్ల బాలకృష్ణ, గోగు ఆంజనేయులు, చెన్నకేశవులు, రంగయ్య, చిన్నయ్య, గురప్పడు, బ్రహ్మయ్య, నాగయ్య, సుబ్బయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## బిజెపిలో చేరిన ఉన్నం భాస్కర్‌రావు

**- బిజెపినీ బలోపేతం చేస్తా ఉన్నం**

కందుకూరు, మేజర్‌న్యూస్: బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల అధినేత, వ్యాపారవేత్త ఉన్నం భాస్కర్‌రావు విజయవాడలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సమక్షంలో



భాజతీయ జనతా పార్టీలో చేరారు. గురువారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో భాస్కర్‌రావుకు పార్టీ జెండా కప్పి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు, ప్రాభవానికి, అంకితభావంతో, సమైక్యంగా, సమున్నతంగా అందరూ కలిసి కృషి చేయాలని ఆమె సూచించారు. బిజెపి నేత ఉన్నం భాస్కర్‌రావు మాట్లాడుతూ కందుకూరు పార్టీ ని కేంద్రం,రాష్ట్రం లో అధికారంలోకి తీసుకు వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని



ఉన్నం భాస్కరరావు చెప్పరూ ప్రధాని మోదీ నాయకత్వం లో దేశంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలిజేసి పార్టీ పటిష్టత కు పాటుపడుతానని తెలిపారు. త్వరలో ఉన్నం భార్కర్‌రావును కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా నియమించే అవకాశాలు ఉన్నాయి. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర బాధ్యులతోబాటు, జిల్లా అధ్యక్షులు సీపారెడ్డి వంసీదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ,నాయకులు తోగంటి శ్రీనివాసరావు, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి చుంది మురళీధర్ ,ఉపాధ్యక్షుడు మాల్యాద్రి నాయుడు, కార్యదర్శి వేములపల్లి శ్రీధర్ ,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మాతోరి రమేష్ నాయుడు, నాయకులు గొడ్డేటి రాఘువ, కె అజయ్ రెడ్డి,కందుకూరు భాజపా నేతలు మన్నేపల్లి వరప్రసాదరావు, జే. వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లారా... ఇకనైనా కళ్ళు తెరవండి

**- జగన్ మళ్ళీవస్తే మన భవిష్యత్తే అంధకారం**

**- గుడ్లూరులో జయహో బీసీ కార్యక్రమం**

**- నేతలకు ఘనస్వాగతం**

గుడ్లూరు, మేజర్‌న్యూస్: బీసీ సోదర సోదరీమణులు ఇకనైనా కళ్ళు తెరిచి, రాష్ట్రంలో తమకు జరుగుతున్న అన్యాయాలను గ్రహించాలని, తెలుగుదేశం పార్టీ బీసీ నేతలు విజ్ఞప్తి చేశారు. పార్టీ పిలుపుమేరకు గుడ్లూరులోని ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్లో గురువారం సాయంత్రం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించగా బీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమానికి విచ్చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, ఇతర నేతలకు ఘనస్వాగతం పలికారు. నేతలు, కార్యకర్తలు అందరూ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు అనేక అవమానాలకు గురవుతూనే ఉన్నారని,



ప్రధానంగా బీసీలపైనే హత్యలు, దాడులు జరిగాయని, లెక్కలేనని అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో బీసీలకు సంబంధించిన లక్షల ఎకరాలను వైసీపీ నేతలు కబ్జా చేసి ఆక్రమించుకున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ హయాంలో అమలు చేసిన 30కి పైగా పథకాలను ఎందుకు నిలిపివేశారో సమాధానం చెప్పాల్సిన బాధ్యత జగన్మోహన్ రెడ్డి పై ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఈరోజు అత్యంత బలంగా ఉందంటే దానికి కారణం కేవలం బీసీ లేనని గుర్తు చేశారు.కందుకూరు నియోజకవర్గంలో బీసీలకు అండదండగా నిలుస్తూ, అన్ని విధాలా చేయూతనందిస్తున్న



ఇంటూరి నాగేశ్వరరావును రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, బీసీ సోదరి సోదరీమణులంతా ఐకమత్యంగా పనిచేసి ఆయనను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీల కోసం అమలు చేసిన పథకాలను ఒక్కొక్కటిగా వివరిస్తూ, ఏ పథకం ద్వారా ఏ సామాజిక వర్గానికి ఏ స్థాయిలో మేలు జరిగిందో విడమరిచి చెప్పారు. కందుకూరు నియోజకవర్గం లో బీసీలకు రాజకీయంగా ఎన్నో అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్, మాలకొండ చైర్మన్ పదవులను గతంలో బీసీలకు కేటాయించి వారిని సముచిత రీతిలో గౌరవించామని గుర్తు చేస్తూ.... గడచిన నాలుగున్నర సంవత్సరాలలో నియోజకవర్గంలో బీసీలకు ఏమి చేశారో చెప్పగలిగే ధైర్యం ఉందా అని స్థానిక ఎమ్మెల్యే మహీధర్ రెడ్డిని నాగేశ్వరరావు ప్రశ్నించారు. కేవలం బీసీలను ప్రతి ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా వాడుకోవడం ఎమ్మెల్యేకు బాగా అలవాటని, గెలిచిన తర్వాత తన మనుషులకి అధిక ప్రాధాన్యత ఇస్తూ, బీసీలను ఎక్కడా రాజకీయంగా ఎదగనీయకుండా కుట్రలు చేయడం మామూలేనని నాగేశ్వరరావు విమర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, ప్రకాశం జిల్లా మత్స్యకార సాధికార సమితి అధ్యక్షుడు నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మద్దసాని కృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గద్దగుంట శ్రీనివాసులు, నాయకులు ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, చిత్తారి మల్లికార్జున, పొట్టేళ్ల మురళి, మేకపోతుల రాఘవులు, తిరుపతి బుల్లయ్య, కందుల కొండయ్య, చిట్యాల యానాదయ్య, పోలగంగు కృష్ణ, మద్దసాని శ్రీనివాసులు, షేక్ బాబు, మేకల మాల్యాద్రి, కాకు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుతోనేసమాజ అభివృద్ధి సాధ్యం

**- కంచర్ల రామయ్య**

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో కొత్త ఓటర్ల సమ్మేళన జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కొత్త ఓటర్ యొక్క ప్రాముఖ్యత ఆన్‌లైన్‌లో చెప్పారు. ఈ సందర్భంగాప్రకాశం ఇంజనీరింగ్



కళాశాల కరస్పాండెంట్ డా.కంచర్ల రామయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటను హక్కుగా పొంది సమాజానికి ఉపయోగపడే వారిని ప్రజాప్రతినిధులకు చట్టసభలకు పంపడం ఓటుతోనే సాధ్యమన్నారు. కొత్త గా ఓట్లు పొందిన వారు సమాజ అభివృద్ధి, మౌళిక వసతుల కల్పన, విద్యా, వైద్య, ఉపాధి అవకాశాలు కల్పించే ప్రభుత్వాల ఎంపికలో కీలక పాత్రపోషించాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు అడపాల మదన్ సాయిరెడ్డి, బిజెపి నాయకులు రాఘువులు, డాక్టర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా కె.రామా నాయక్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ బాలికల పాఠశాల నందు వార్డెన్, ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా గణతంత్ర్య దినోత్సవం రోజున ఉత్తమ ఉపాధ్యాయుడు గా అవార్డు అందుకుంటున్న కే. రామా నాయక్‌కు సూర్య రిపోర్టర్ ఎం.నెమలిగుండం, రిపోర్టర్ నాయబ్ రసూల్, టీవీ రిపోర్టర్ అబ్దుల్ రహిమాన్, శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుష్మాన్ భారత్ అవార్డు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజేషన్ చేయడానికి ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయము విధితమే. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్య వివరాలను ఈ హెల్త్ రికార్డుగా ఎలక్ట్రానిక్ రూపంలో భద్రపరచడం జరుగుతున్నది. ప్రభుత్వ ఆసుపత్రులలో ఓపిల వద్ద రద్దీ తగ్గించడానికి స్కాన్ అండ్ షేర్ అనే పద్ధతి ద్వారా త్వరితగతిన



ఓపి టికెట్లు ఎలక్ట్రానిక్ రూపంలో ఇచ్చే పద్ధతికి శ్రీకారం చుట్టారు. 2023వ సంవత్సరానికి జాతీయస్థాయిలో ఆయుష్మాన్ భారత్ పథక నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచినది. రాష్ట్రస్థాయిలో ఆయుష్మాన్ భారత్ పథక నిర్వహణకు గాను రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రభుత్వ ఆసుపత్రులకు అవార్డులు ప్రకటించడం జరిగినది. గిద్దలూరు పట్టణ కోటగడ్డ ప్రాథమిక వైద్యశాలకి జిల్లాస్థాయిలో స్కాన్ అండ్ షేర్‌ను సమర్థవంతంగా చేసినందుకు అవార్డును ప్రకటించడం జరిగినది. ఒంగోలులో జరగనున్న జిల్లా స్థాయి రిపబ్లిక్ డే వేడుకలలో ఈ అవార్డును ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ షేక్ మహబూబ్ షరీఫ్ అందుకోనున్నారు.

## జిల్లా ఉత్తమ సియఫ్.యల్ కౌన్సిలర్‌గా బాబూరావు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు సొసైటి ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత కేంద్ర కౌన్సిలర్ గుర్రం బాబూరావుకు రిపబ్లిక్ డే సందర్భంగా ఒంగోలులో ఇచ్చే ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ అవార్డుకు నన్ను ఎంపిక చేసినందుకు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజనేయులుకి ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్ కుమార్‌కి, యల్.డి.యం. అబ్దుల్ రెహమన్‌కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# క్రీడాకారులకు శాపంగా మారిన అధికారుల నిర్లక్ష్యం






## నియోజకవర్గస్థాయిలో ఆడకుండానే ఇంటిదారి పట్టిన క్రికెట్ క్రీడాకారులు

బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నియోజవర్గ స్థాయికి వెళ్లిన క్రికెట్ టీంకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నియోజవర్గ స్థాయిలో క్రికెట్ ఆడకుండానే ఇంటి ముఖం పట్టిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా క్రీడలను ప్రారంభించి గ్రామస్థాయి నుంచి మండల స్థాయి మండల స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి నియోజవర్గస్థాయి నుంచి జిల్లాస్థాయికి వెళ్లేందుకు క్రీడలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గ్రామస్థాయిలో వివిధ క్రీడలు నిర్వహించారు. బల్లికురవ మండలంలో గ్రామ స్థాయి నుండి మండల స్థాయికి 21 క్రికెట్ టీములు వచ్చాయి. నాలుగు విజయాలతో బల్లికురవ టీమ్ మండల స్థాయిలో విజయం సాధించి నియోజకవర్గస్థాయికి వెళ్ళింది. గురువారం బల్లికురవ క్రికెట్ టీమ్ నియోజవర్గ స్థాయిలో అద్దంకిలో క్రికెట్ ఆడేందుకు అద్దంకి వెళ్ళగా అక్కడ ఎంపీడీవో టీమ్‌లోని కొందరి పేర్లు లేకపోవడంతో బల్లికురవ టీమ్ నా క్రికెట్ ఆడించేందుకు నిరాకరించారు. గ్రామస్థాయి, మండల స్థాయిలో విజయం సాధించినప్పటికీ తమ టీమ్ సభ్యుల పేర్లు ఎందుకు లిస్టులో లేవని క్రీడాకారులు ఎంపీడీవో ప్రశ్నించగా టీమ్ సభ్యుల పేర్లు బల్లికురవ నుంచి వచ్చిందని తమకు ఎలాంటి సంబంధం లేదని ఎంపీడీవో వివరించారు.దీంతో మనస్థాపానికి గురైన క్రీడాకారులు బల్లికురవ ఎంపీడీవో కార్యాలయం వద్దకు వచ్చి ధర్నాకు దిగారు.ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని క్రీడా స్ఫూర్తితో క్రీడలాడితే నియోజకవర్గ స్థాయిలో తమ పేర్లు ఎందుకు తొలగించారు అని క్రీడాకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ అధికారి తమను పట్టించుకోకపోయినా తమ సొంత ఖర్చులతో క్రికెట్ ఆడేందుకు అద్దంకి వెళితే తమకు అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే కలెక్టర్ ఫిర్యాదు చేస్తామన్నారు. దీంతో ఎంపీడీవో క్రీడాకారులతో మాట్లాడి బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమింపజేశారు.

# 27న వైఎస్ షర్మిల జిల్లా పర్యటన : శ్రీపతి సతీష్

## ఒంగోలులో స్వాగత ఫ్లెక్సీల అనుమతి కోరుతూ కమిషనర్‌కి వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 27వ తేదీన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జిల్లా పర్యటన నేపథ్యంలో ఒంగోలులో స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతి ఇవ్వవల్సిందిగా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ కమిషనర్‌ను కోరారు. గురువారం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎస్‌కె రసూల్‌తో కలిసి నగర కమిషనర్ వెంకటేశ్వర్లను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలులోని ప్రధాన కుడళ్ళలో వివిధ జరిగిపోయిన కార్యక్రమాల ఫ్లెక్సీలు ఇంకా ఉన్నాయని, అవి తొలగిస్తే తాము ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకుంటామని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఫ్లెక్సీల తొలగింపుకు క్రింద స్థాయి అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# రెవెన్యూ శాఖలో పదోన్నతులు

## – పది మంది ఆఫీస్ సబార్డినేటర్లకు జూ. అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఉత్తర్వులను అందజేసిన కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 10 మంది ఆఫీస్ సబార్డినేట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ప్రమోషన్ ఇచ్చారు. గురువారం స్పందన హాలులో వారికి ఈ మేరకు ఉత్తర్వులను అందించారు. మరింత బాధ్యతగా విధులు నిర్వహించి భవిష్యత్తులో మెరుగైన స్థాయికి చేరాలని వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, కలెక్టరేట్ ఏ.ఓ. చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చంద్రబాబు

## జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

### పులిపాడులో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రజలను చంద్రబాబు మోసం చేసాడని, చంద్రబాబు ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి లేకుండా నాశనం చేసారని దర్శి మాజీ ఎమెల్యే, వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని పులిపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారాని ప్రారంభించారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ చంద్రబాబు చేసిన అర్భటం తప్ప అభివృద్ధి లేదని అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వై. ఎస్ కుటుంబానికి తమ కుటుంబానికి అవినాబావ సంబంధం ఉందని అన్నారు. జగన్ వెంట తమ కుటుంబం ఉంటుందని, అదేవిధంగా జగన్ కూడా తమను అందరిస్తున్నాడని అన్నారు. రోడ్డుపై ఉన్నా వికలాంగుడిని ఆప్యాయతగా పలకరించారు. తనకు మోటార్ సైకిల్ కావాలని అడగగా ఇస్తానని హామీ ఇచ్చారు. పీర్ల చావిడి, రామాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తన్నారు. గ్రామంలో గల వై. ఎస్. ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళ అర్పించారు.

# ఉత్తమ సిహెచ్‌ఓగా అవార్డ్ అందుకోనున్న షేక్ ముంతాజ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణంశెట్టి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న షేక్ ముంతాజ్ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలకు అనునిత్యం ఎల్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విధి నిర్వహణలో చేస్తున్న సేవలకు గుర్తుగా ఉన్నతాధికారులు, ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సిహెచ్‌ఓగా ఒంగోలులో జరుగుతున్న జిల్లా స్థాయి రిపబ్లిక్ డే వేడుకలలో ఈ అవార్డును అందజేయుచున్న సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలు, వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# గిద్దలూరు తహశీల్దార్‌కు అరుదైన గౌరవం

## విజయవాడలో గవర్నర్ చేతుల మీదగా ఏఈఆర్‌వో అవార్డు ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గిద్దలూరు తహశీల్దార్ సీతారామయ్యకు అరుదైన గౌరవం దక్కింది. ఓటర్ల జాబితాలో ప్రతిభ కనబర్చిన తహశీల్దార్ సీతారామయ్యకు బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీస్ (ఏఈఆర్ఓ) అవార్డుకు ఎంపికైయ్యారు. గురువారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదగా అవార్డును అందుకున్నారు. ఇటీవల జరిగిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో గిద్దలూరు తహశీల్దార్ అన్నీ అంశాల్లో ముందు భాగంలో ఉండటంతో ఈ అవార్డుకు ఎంపికైయ్యారు. తహశీల్దార్ సీతారామయ్యకు అవార్డు రావడంపై అధికారులు, మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అంబవరం కొత్తపల్లి గ్రామసర్పంచ్ ముప్పాళ్ళ శ్యామల నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకల్లో కనిగిరి మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పలువురు నాయకులు పాల్గొని నూతన గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమానికి వచ్చినందుకు సర్పంచ్ శ్యామల దంపతులు ఉగ్రకు, నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉగ్ర, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రకాశం భవనంలో నూతనంగా రెవెన్యూ రికార్డు కార్యాలయం ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం భవనంలో నూతనంగా నిర్మించిన రెవెన్యూ రికార్డు భవనాన్ని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ గురువారం ప్రారంభించారు. రూ. 15లక్షల వ్యయంతో ఆరు నెలల కాలంలో 1800 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ రికార్డు భవన నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను ఈ సందర్భంగా కలెక్టర్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ శ్రీమతి ఆర్. శ్రీలత, ట్రైనీ కలెక్టర్ శ్రీ.సౌర్య మన్ పటేల్, ఏ.పీ.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. భాస్కర్ బాబు, కలెక్టరేట్ ఏ.వో.చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అనంతరం ప్రకాశం భవనం మొదటి అంతస్తులో సి, డి సెక్షన్లకు కోసం ఆదునీకరించిన గదిని కూడా కలెక్టర్ ప్రారంభించారు.

# దామచర్ల సారథ్యంలోనే ఒంగోలు అభివృద్ధి సాధ్యం

## 14వ డివిజన్ ప్రజలతో 'నారీ కోసం నాగ సత్యలతమ్మ'





ఒంగోలు, మేజర్‌న్యూస్: దామచర్ల జనార్ధన్ సారథ్యంలోనే ఒంగోలు అభివృద్ధి సాధ్యమని, టిడిపి గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని దామచర్ల నాగ సత్యలతమ్మ పిలుపునిచ్చారు. 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ' కార్యక్రమాన్ని గురువారం ఒంగోలు నగరంలోని 14వ డివిజన్ రైల్వే క్వార్టర్స్ 1, 2వ లైన్స్‌లో గల గోష్ రోడ్‌లో స్థానిక మహిళలుతో కలిసి స్థానిక సమస్యలు గురించి మాట్లాడారు. జనార్ధన్ హయాంలో 14వ డివిజన్ అభివృద్ధి పథంలో నడిస్తే నేడు వైసీపీ ప్రభుత్వ పాలనలో పెంచిన కరెంటు బిల్లుల మీద, ఈ సైకో ప్రభుత్వంలో పెంచిన నిత్యావసర వస్తువుల ధరలపైన స్థానిక మహిళలు మండిపడ్డారు. కనీసం మున్సిపాలిటీ వారు కూడా ఫాగింగ్ చేయటం కూడా లేదని స్థానిక మహిళలు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో నాగ సత్యలతమ్మా మాట్లాడుతూ త్వరలో మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేసి నగరంలో ఎక్కడ డ్రైనేజీ సమస్యలు, దోమలు సమస్యలు లేకుండా చేస్తామని తెలిపారు. అదే విధంగా ఆగిపోయిన టిడ్కో గృహాలని వెంటనే లబ్ధిదారులకి అందజేయడం జరుగుతుందన్నారు. అందరూ కలిసి కష్టపడి పనిచేసి అమరావతి రూపశిల్పి నారా చంద్రబాబు నాయుడుని ఒంగోలు నగర అభిరుద్ధి ప్రదాత దామచర్ల జనార్ధన్‌ని గెలిపించుకోవాలని, ఆ దిశగా పని చేయాలని సూచించారు. జనార్ధన్ సారథ్యంలోనే ఒంగోలు అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 14వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం

వేటపాలెం, మేజర్‌న్యూస్: కొండేపి మండలంలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కొండేపి మండల కేంద్రంలోని పొదిలి రోడ్డు వద్ద చందు కళ్యాణ మండపంలి నందు కొండేపి మండలం విస్తృతస్థాయి సమావేశం ముందుగా జరగనుంది. మర్రిపుడి మండలంలో నేడు సాయంత్రం 03 గంటల నుంచి 06 గంటల వరకు మర్రిపూడి మండల కేంద్రంలో గట్టుపల్లి సుబ్రహ్మణ్యం గృహము నందు మర్రిపూడి మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశంలి జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా కొండేపి నియోజకవర్గ శాసనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొంటారు. ఈ రెండు మండలాల లోని మండల, గ్రామస్థాయి నాయకులు నాయకులు, మాజి ఇంచార్జిలు (సీనియర్ నాయకులు), క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జీలు అందరూ హాజరవ్వాలన్నారు.

## తహసీల్దార్‌కు బెస్ట్ ఏఈ ఆర్‌ఓగా అవార్డు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల తహసిల్దార్ సీతారామయ్యకు ఎన్నికల విధులకు సంబంధించి బెస్ట్ ఏఈ ఆర్‌ఓగా గవర్నర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో గిద్దలూరు తాసిల్దార్ సీతారామయ్యకు గవర్నర్ అవార్డును ప్రదానం చేశారు. గిద్దలూరు తాసిల్దార్‌కు సూర్య రిపోర్టర్ ఎం.నెమలిగుండం, విలేఖరి నాయబ్ రసూల్, మేనేజింగ్ డైరెక్టర్ చీమలదిన్నె శ్రీకాంత్ బాబు, విలేఖరి అబ్దుల్ రహిమాన్, టీవీ రిపోర్టర్ కాజా హుస్సేన్, వీఆర్వోలు వైపీ రంగయ్య, వెంకటరామయ్యలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆడుదాం ఆంధ్రలో అస్వస్థతకు గురైన క్రీడాకారిణి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు కందుకూరులో నిర్వహించారు. కబాడీ ఆట ఆడుతున్న సమయంలో ఉలవపాడు మండలంలో కరేడు పంచాయితీకి చెందిన వాయిల రోహిణి అనారోగ్యానికి గురి కావడంతో కందుకూరు హాస్పిటల్‌లో చేర్పించగా మెరుగైన వైద్య నిమిత్తం ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు. కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి డాక్టర్లతో స్వయంగా మాట్లాడి ఎమ్మారై స్కానింగ్, సిటీ స్కాన్, మెడిసిన్స్ ఎమ్మెల్యే సొంత ఖర్చులతో చేయించారని ఎంపీడీఓ ఎన్.విజయ గురువారం తెలిపారు.

## పనుకుమడుగులో గిరిజనుల దాహార్తి తీర్చిన సర్పంచ్ హారిక



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పనుకుమడుగు గిరిజన గ్రామంలో గురువారం దోర్నాల మేజర్ సర్పంచ్ చిత్తూరు హారిక ఆధ్వర్యంలో మంచినీటి దాహార్తిని తీర్చే దుకుగాను బోరుబావిని తవ్వించడం జరిగింది. ముఖ్యంగా ఇటీవల ఎర్రగొండపాలెం వైసిపి ఇన్చార్జ్ తాడిపర్తి చంద్రశేఖర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడంతో ఆయన స్థానిక సర్పంచి ని ఈ సమస్యపై వెంటనే స్పందించి గిరిజనుల దాహార్తిని తీర్చాలని ఆదేశించడంతో వెనువెంటనే స్పందించి నూతన బోరుబావిని తవ్వించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ బోరుబావిలో నీరు బాగా లభించడంతో స్థానిక గిరిజనులు తమ ఆనంద ఉత్సాహాలను వెలిబుచ్చారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్ చిత్తూరు హారికను గిరిజనులు అభినందించారు.

# జగన్‌రెడ్డి పాలనలో ఉపాధి కోల్పోయిన కార్మికులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: టెక్కలి నుంచి కుప్పం వరకు చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్రలో భాగంగా ఒంగోలు నియోజకవర్గం స్థానిక విష్ణుప్రియ కన్వెన్షన్ హాల్లోలో టిఎన్‌టియుసి పతాకావిష్కరణ చేసి, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. కార్మికులతో ఏర్పాటుచేసిన ముఖాముఖిలో పాల్గొని విద్యుత్ కార్మికులు ఆర్టీసీ, టు వీలర్ మెకానికల్ వర్కర్స్‌ను కలసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. సందర్భంగా రాష్ట్ర టిఎన్‌టియుసి అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ కోటి 50 లక్షలు ఉన్నటువంటి కార్మికులు ఈ రోజున రోడ్డున పడ్డారని ఈ సైకో రెడ్డి పాలనలో కార్మికులందరూ అసంతృప్తితో ఉన్నారు. కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించలేక చేతులు ఎత్తేసిన ఈ జగన్ రెడ్డి అహంకార ధోరణితో మున్సిపల్ కార్మికుల్ని అంగన్వాడి వర్కర్లు ఇలా అన్ని రకాల భవన నిర్మాణ కార్మికుల ను రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు చేసిన వాళ్ళ ఆవేదన వినిపిస్తున్న గాని పట్టించుకోకుండా వాళ్ల ఘోడు వినకుండా ఉక్కు పాదంతో అణచివేయడం చాలా బాధాకరమని ఈ సైకో రెడ్డి కార్మిక ద్రోహిగా మిగిలిపోయాడని ఇకనైనా కార్మికులందరూ మేల్కొని చంద్రన్నను గెలిపించుకుంటే చంద్రబాబు నాయుడుతో మాట్లాడి మీ నాయకురమైనటువంటి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సంధ్భంగా టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు మాట్లాడుతూ గురువారం ఒంగోలు నియోజకవర్గంలో కార్మికులందరూ వాళ్ళ గోడు వినిపించుకోవాలంటే కనీసం పట్టించుకోనటు వంటి ఈ స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి పేకాట ఆడుకోడానికి సమయం చాలటలా ఎలాంటి వాడు ఇంకా కార్మిక సమస్యలు పట్టించుకోడని, ఈ కార్మిక ద్రోహిని తరిమి కొట్టడానికి కార్మికులందరూ ముక్తకంఠంతో ఏకమై దామచర్ల జనార్ధన్‌ని గెలిపించుకోవాలని కోరడం జరిగింది. ఈ



కార్యక్రమంలో జోన్-4 ఇంచార్జి అంబూరి సింధుజా, జోన్-1 ఇంచార్జి కొంగంటి లెనిన్ బాబు, జోన్-2 ఇంచార్జీ ఫణీశ్వర రావు, మోహన్ రావు, టిఎన్‌టియుసి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు కొక్కెర నాగరాజు, ప్రధాన కార్యదర్శి, ఈదర మల్లయ్య, ఒంగోలు నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు జెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అబ్బూరి రాంబాబు, కార్యదర్శి బడే సాహెబ్, రాష్ట్ర కార్యదర్శి చుండూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ఎమ్.శ్రీరామమూర్తి, గంగినేని రమేష్, అబ్బూరి శ్రీనివాసరావు, గుండెబొమ్మ వెంకట్రావు, టిఎన్‌టియుసి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో డాక్టర్ ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతపురం గ్రామ పంచాయతీ లోని కొత్తపల్లి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి చిన్నాన్న సానికొమ్ము చిన వెలుగొండ రెడ్డి దశదినకర్మలో మాజీ ఎమ్మెల్యే కనిగిరి ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, ఆర్‌టిఆర్ కందుల వెంకటసుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కోటపాటి రమేష్ రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, ఆకుపాటి శ్రీను, పెంచికల రామకృష్ణ,



కూరాకు బాల నారాయణ, బలసాని కోటయ్య, మాశపోగు ఎర్రయ్య, కూడలి రోశయ్య, కూడలి దశరథ, బూసి రామకోటిరెడ్డి, శ్యామల పుల్లయ్య, కాసిం దేవి రెడ్డి, వెంకటేశ్వర్లు, శెట్టి దేవసహాయం, షేక్ జిలాని, మల్లబోయిన వెంకటేశ్వర్లు, ఎలనాటి ప్రభుదాస్, బలరాం, వేము వెంకయ్య, కొటికల బాదుర్ల తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను ప్రారంభించిన సర్పంచ్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటుచేసిన సామాజిక మరుగుదొడ్లను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, నాయకులు చేతుల మీదుగా గురువారం రిబ్బన్ కట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి చిత్తూరు హారిక మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు ద్వారా మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ గంట రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ



ఎంపీపీ జోగి వెంకటనారాయణ, వార్డు సభ్యులు జబ్బార్, విజయ,బుజ్జి, నరసింహ రెడ్డి, పంచాయితి కార్యదర్శి, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం గురువారం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డా.కారుమూరి విజయబాబుఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఓటును ఎలా వినియోగించుకోవాలని, ఓటు యొక్క విలువను విద్యార్థులకు తెలియచేశారు. ఇతర అధ్యాపకులు కూడా ఓటు విలువను విద్యార్థులకు తెలియచేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కూడా స్థానిక నటరాజ్ కూడలిలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఎన్.జయ సింహ,



జి.రమేష్, అతిథి అధ్యాపకులు వి. హర్లీ జయరాజ్, పి.రాజేష్, బి.యల్లారావు, సి.హెచ్.కృష్ణరెడ్డి, బి.నరసింహారావు, సి.హెచ్. రమణా రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఓటు హక్కును వినియోగించు కోవాలి: ఎంపీడీఓ విజయ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అధి కారులు,అధ్యాపకులు, స్థానిక డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు ఓటర్ల హక్కుల నినాదాలతో స్థానిక అంబేద్కర్ విగ్రహం వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ ఎన్.విజయ మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ యొక్క ఓటు హక్కును వినియోగించు కోవాలని చెప్పారు.మండల విద్యాశాఖాధికారులు ఎం.వి.వి ప్రసాద్ రావు, పి.రమణయ్య మాట్లాడుతూ ఓటర్ హక్కుల ప్రాధాన్యత, రాజకీయ నాయకుల యొక్క ప్రలోభాలకు ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోరాదని తెలిపారు. కరేడు పంచాయతీలోని మర్రిచెట్టు సంఘం ఎస్టీ కాలనీ వాసులకు ఓటు హక్కు విలువను వివరించారు. డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య మాట్లాడుతూ ఓట్లు లేని వారు ఫామ్ 6ను,ఓటర్ అందుబాటులో లేనప్పుడు ఫామ్7 ను నింపి బిఎల్‌ఓల




ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం అంబేద్కర్ ఆడిటోరియం వద్ద జరిగిన కార్యక్రమంలో క్విజ్ పోటీల్లో గెలుపొందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్.జిలాని భాష, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీరామ సప్తాక్షరి గ్రంథాలకు పూజలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ ఏరియాలోని అద్దేపల్లి గ్రామం నందలి రామనామ క్షేత్రంలో గురువారం 73వ శ్రీరామ నామ స్మరణ కోటి మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున మహోత్సవాలకు వంగర చలమయ్య సిద్ధాంతి - కళావతి దంపతులుఅంకురార్పణ చేశారు.శ్రీ వెంకటేశ్వర భజన సమాజం ఆర్గనైజర్ ఆత్మూరి మురళి సూర్యప్రకాశరావు ప్రభాత సేవ నిర్వహించారు.గం 10లకు శ్రీరామ రామ రామ సప్తాక్షరి పటమును నగరోత్సవం నిర్వహించారు.గం 12లకు భక్తులచే లిఖించబడిన శ్రీరామ సప్తాక్షరి గ్రంథము లకు, స్వామివారి సమక్షంలో 108 మంది మహిళ తో సామూహిక పూజలు జరిగాయి. పూజలను వంగర చలమ య్య సిద్ధాంతి నిర్వహించారు. సాయం త్రం గం 5 ల నుండి శ్రీ మల్లేశ్వర భక్త సమాజం ఆర్గనైజర్ కౌతరపు గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో భజన కాలక్షేపం నిర్వహించారు.గం 7ల నుండి శ్రీ వేణుగోపాల మురళి కోలాట భక్త సమాజం ఆర్గనైజర్ కుందేటి రమేష్ ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆధ్యాత్మిక సంఘం అధ్యక్షులు కొన్నిపాటి భాస్కరరావు, తిరువీధుల దేవాజీ,వంగర నాగేశ్వరరావు సిద్ధాంతి,రామనాథం రామ కృష్ణ,కొన్ని పాటి సత్యనారాయణ,కాగిత దుర్గాప్రసాదరావు తదితరులు పర్యవేక్షించారు.

## పట్టణంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకి పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో గల ఖాళీ స్థలం నందు జరుగును. ప్రోగ్రామ్‌కు చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ ఛైర్మెన్లు రాచర్ల దామోదర రామకృష్ణారావు, ఖాతా దీపిక, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు హాజరగుచున్నారు.

# 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల తాశీల్దార్ సీతారామయ్య ఆధ్వర్యంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులచే భారీ అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామసుబ్బయ్య హాజరై ర్యాలీ ప్రారంభించి దారి పొడవునా



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలని నినాదాలు చేస్తూ గాంధీ బొమ్మ కూడలి వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ వెళ్లి మానవహారంగా ఏర్పడిన తదుపరి విద్యార్థులు ప్రజలు అధికారులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ సమాజాభివృద్ధి పేదల తలరాతను మార్చుటకు పదునైన అస్త్రం ఓటుహక్కు, భిన్నత్వంలో ఏకత్వం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమన్నారు. దేశం పట్ల యువతకు ఎంత బాధ్యత ఉంటుంది అనేది స్పష్టంగా భవిష్యత్తును నిర్దేశించుకుంటూ మంచి పాలకులను ఎంచుకోవడానికి రానున్న ఎన్నికలే మంచి అవకాశం తద్వారా మెరుగైన జీవన ప్రమాణాలకోసం జాగృతం కావడానికి ఏర్పడుతుంది. 18 సంవత్సరాల పూర్తయిన పౌరులందరికి భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కు స్వచ్ఛందంగా వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ, నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య, గిద్దలూరు ఉప తాసిల్దార్ సుబ్బారావు, ఎన్నికల ఉప తాహశీల్దార్ భారతి బాయ్, మండల విద్యాశాఖ అధికారి జింక వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నాగభూషణ్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# 27న షర్మిల పర్యటనను జయప్రదం చేయండి

దర్శి, మేజర్‌న్యూస్: ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలారెడ్డి ఒంగోలు పర్యటను జయప్రద చేయాలి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుట్లూరి కొండారెడ్డి కోరారు.



ఒంగోలులో ఈనెల 27న 10:30 గంటలకు ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలా రెడ్డి, మాజీ రాజ్య సభ సభ్యులు కె.వి.పి. రామచంద్రరావు, సి. డబ్ల్యూసి సభ్యులు ఎన్. రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ ప్రధానకార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు పీసీసీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్, ఎఐసిసి కార్యదర్శులు సిడి మేయప్పన్, మాజీ కేంద్ర మంత్రివర్యులు జె.డి.శీలం, ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి రాష్ట్ర నాయకులు ఒంగోలులో జరిగే జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశములో పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కిట్స్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి హాజరై




మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకువచ్చే బాధ్యత ఒక విద్యార్థినీ విద్యార్థిపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఓటు ప్రతీ పౌరుని సామాజిక బాధ్యత,ప్రతీ పౌరుడు ఓటరుగా మారాలి ఓటు వేసి భవిష్యత్తు సమాజాన్ని ఉన్నతంగా నిర్మించాలి. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లగా నమోదు చేసుకొందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు డాక్టర్ జెవి అనిల్ కుమార్, పి.రామ్మోహన్, కె.రాముడు, కే.కిషోర్ బాబు, ఏ.అమృతవల్లి, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర, విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పాలన చేస్తున్నాం

## -నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు

చీరాలరూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పాలన చేస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. మండలంలోని బోయినవారిపాలెం గ్రామంలో గురువారం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, ఏర్పాటు చేసిన సీసీ రోడ్డులకు కరణం వెంకటేష్‌బాబు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ రూ.43లక్షలతో గ్రామంలో నూతన సచివాలయ భవనం, రూ.2కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, గవిని శ్రీని వాసరావు, ఆసాది అంకాలరెడ్డి, బోయిన కేశవులు, బండారు శివపార్వతి, నాదెండ్ల కోటేశ్వరరావు,



బిట్రా శ్రీనివాసరావు, కోటి రవి, చప్పిడి రామచంద్ర, పృధ్వి ధనంజయ్, శీలం వెంకటేశ్వరమ్మ, ఎరిపిల్లి రమణ, పర్వనేని శ్రీనివాసరావు, ఆవుల కొండలు, గుమ్మడి చిన్నబాబు, బక్క అద్దంకి రెడ్డి, షేక్ మస్తాన్ తదితర నాయకులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్లకు పురస్కారం

చీరాల, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్‌లను జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఘనంగా సత్కరించారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో గురువారం నిర్వహించిన ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ సభ్యుడు ఎ నాగవీరభద్రాచారి, విశ్రాంత ఎంఈవో జి




వీరబ్రహ్మం, విశ్రాంత ప్రిన్సిపాల్ గాదె హరిహరరావు, విశ్రాంత వ్యవసాయ శాఖ ఎండి మునగాల ధశరధ రామయ్య, విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మొండితోక కోటేశ్వరరావులను జిల్లా కలెక్టర్ రజింత్ భాష సన్మానించి, పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్‌పి మహేష్‌బాబు, రెవిన్యూ అధికారులు, వ్యవసాయ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దళిత బహుజన రిసోర్సు సెంటర్ ఔదార్యం

చీరాల, మేజర్ న్యూస్: ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాను బాధితులకు దళిత బహుజన రిసోర్సు సెంటర్ ప్రతినిధులు ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక జంగిలి కటోటేశ్వరరావుకాలనీ తుఫాను బాధితులకు డీబీఆర్‌సి(దళిత బహుజన రిసోర్సు సెంటర్) నగదు సాయం అందజేసి తమ ఔదార్యాన్ని




చాటుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్క కుటుంబానికి రూ. 4వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని రిసోర్సు సెంటర్ ప్రతినిధులు తెలిపారు. సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా అధికారి అయిన వేటపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ రాజ్ దబోరా హాజరై మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు డిబిఆర్ఎస్ చేస్తున్న సాయం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా దబోరా మాట్లాడుతూ గిరిజనులు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవరపల్లి డేవిడ్‌రాజ్, వి భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు నేడు ఆలయ కార్యనిర్వాహణాధికారి గోలమారి శ్రీనివాస్ రెడ్డి



ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని ఉభయ ఆలయాల్లో ఉన్న హుండీల లెక్కింపులో భాగంగా రూ.7,86,388లు, ఈ మొత్తము కూడా 3 నెలల కాలంలో హుండీ ఆదాయంగా వచ్చిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ఇన్స్పెక్టర్ బి.నాగమల్లేశ్వర రాజు, పర్యవేక్షణలో నిర్వహించారు. రాజ్యలక్ష్మి మహిళా భక్త బృందం మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకుల పూజ

అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా స్వామివారికి లక్ష తమలపాకుల పూజా కార్యక్రమాన్ని



గురువారం అత్యంత వైభవోపేతంగా జరిపించారు. ప్రాతఃకాల సుప్రభాతం గోపూజ, బిందె తీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం జరిగాయి. స్వామి వారి అలంకరణ తదుపరి వేద పండితులు అర్చకులు ఉభయ దాతలు వేద స్వస్తి మంగళ వాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ, వినాయక సుబ్రహ్మణ్య స్వామి వార్లకు జీవద్వజ, ఉష్ట్ర వాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ రిత్విక్వరుణ అనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థాన వేద పండితులు అర్చకులు లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గుంటూరు పట్టణానికి చెందిన శ్రీ న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పానకాల శ్రీనివాసరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థాన వేద పండితులు అర్చకులు ఉభయ దాతలను, వారి కుటుంబ సభ్యులను, భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఈవో సుభద్ర నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# టమాటా లోడుతో వెళ్తున్న లారీ బోల్తా

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని సోమవారిపేట గ్రామ



సమీపంలోని శితిరాల కత్తువ దగ్గర అమరావతి, అనంతపురం జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అనంతపురం నుంచి అమరావతికి టమాటా రోడ్డుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొలాలలో బోల్తా పడింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్, క్లీనరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. టమాటా లోడును అనంతపురం నుంచి అమరావతికి తీసుకు వెళ్తుండగా ఈ సంఘటన జరిగిందని లారీ డ్రైవర్ వెల్లడించారు.

# బోడపాడులో వికసిత భారత్ సంకల్పయాత్ర

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: నియోజకవర్గం మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామంలో వికసిత భారత్ సంకల్పయాత్ర చివరి రోజు మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జి పి.వి.కృష్ణారావుతో కలసి



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సంచార జాతుల కన్వీనర్ ఆరబోలు చంద్రశేఖర్, భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చా బీసీ అధ్యయన కమిటీ, 56 బిసి కులాల కార్పొరేషన్ రాష్ట్ర కన్వీనర్ కేతిగుంట్ల సుబ్బారాయుడు, భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ రామయ్య, ఐటి విభాగం నాయకులు కోటపాటి శ్రీకాంత్, వివిధ విభాగాల ప్రభుత్వ ముఖ్య అధికారులు ఈ కార్యక్రంలో పాల్గొని భారతీయ జనతా పార్టీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశంలోని పేదవర్గాల వారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను ఎలా పొందాలి అనే విషయం గురించి వివరించారు.

## భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన ప్రత్యేక విద్య కో ఆర్డీనేటర్

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కోటకట్టవీధి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రాన్ని రాష్ట్ర ప్రత్యేక విద్య అసిస్టెంట్ కోఆర్డినేటర్ జి మల్లికార్జున గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన భవిత కేం ద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఏ విధంగా విద్యను బోధిస్తున్నారు, ప్రతి వారం ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నారా, లేదా తదితర అంశాలపై మండల ఐఈఆర్టీలు కూనం ఉదయలక్ష్మీ, కోటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రానికి సంబంధించిన అన్ని రికార్డులనూ పరిశీలించారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల వికలాంగ పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలూ అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులతోనూ మాట్లాడారు. దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వారికి వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ ను సందర్శించి అక్కడ ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అందిస్తున్న విద్య, ఇతర సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులు, టైం టేబుల్ ను పరిశీలించి, ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ కూనం సుబ్బారెడ్డిని కలిసి పరిశీలనలోని అంశాలను గురించి వివరించారు. ఆయన వెంట మండల సిఆర్ఎంటీ ఎం.వి రమణారెడ్డి ఉన్నారు.



## అంకమ్మ తల్లి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న హనీమిరెడ్డి

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : అద్దంకి వైసిపి ఇంచార్జ్ పాణ్యం హనీమిరెడ్డి మండలంలోని కొప్పరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంకమ్మ తల్లి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఆ తరువాత గ్రామంలో నూతనంగా జరుగుతున్న మసీదు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులకు తన వంతు తాను సాయం అందిస్తానని ప్రకటించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు సీనియర్ వైసీపీ నాయకులు ఓరిగంటి కోటిరెడ్డి బొల్లినేని రామకృష్ణ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సింగరకొండ వద్దగల కె ఆర్ కె డిగ్రీ కళాశాల నందు దాత ఊటుకూరి రామ కోటేశ్వరరావు ఉబ్బ దేవ పాలన చిన్ని మురళీకృష్ణ చంద్రమౌళి ల సహకారంతో 35 వేల రూపాయల విలువచేసే ఫెన్సింగ్ ను ఆయన ప్రారంభించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, స్కేలు బహూకరించారు. అనంతరం శ్రీరామ వృద్ధాశ్రమంలో కొత్తగా నిర్మిస్తున్న



భోజనశాలకు దాత అన్నంగి సుబ్బారావు సహకారంతో లక్ష రూపాయల చెక్కును డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. అనంతరం బంగ్లా రోడ్డు నందుగల చిన్ని శాంతయ్య పిచ్చమ్మ సేవా సదన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, పెద్ద ప్రాజెక్టులు నిర్వహిస్తే రోటరీ ఇంటర్నేషనల్ నుండి కూడా ఫండింగ్ వస్తుందని తెలియజేశారు. సేవా కార్యక్రమాలలో కలిసిమెలిసి పాల్గొనడం ద్వారా వివిధ రంగాలలోని వారు స్నేహ సంబంధాలను పెంపొందించుకోవచ్చు అన్నారు. మంచి పనులు చేసే లక్ష్యంతో పెద్ద వాళ్ళందరూ ఒక వేదిక వేదిక వచ్చినప్పుడు సమాజంలో మార్పు తీసుకురావచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, కార్యదర్శి చప్పిడి వీరయ్య, కోశాధికారి కొల్లా భువనేశ్వరి, వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), చుండూరి మురళి సుధాకర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు దేవ పాలన, పి.ఎల్.వి నరసింహారావు, శ్రీరామచంద్రమూర్తి, లేవీ ప్రసాద్, జ్యోతి చంద్రమౌళి, హరిబాబు, రఫీ, ఉదయ్ భాస్కర్, శ్రీనివాసరావు, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా కాదు-మహిళలకు టోకరా

### -ఇచ్చేది గోరంత-దోచేది కొండంత

### -వైసీపీపై ఎంఎం కొండయ్య ధ్వజం



చీరాల, మేజర్ న్యూస్: ఆసరా పేరుతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి టోకరా వేస్తున్నాడని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మద్దులూరి మాల కొండయ్య ధ్వజమెత్తారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంఎం కొండయ్య మాట్లాడుతూ మహిళల మాంగళ్యాలను తెంచిన ప్రభుత్వం వైసీపీ అని మండి పడ్డారు. డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటి మందికి ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున అందజేసిన ఘనత టిడిపిదేనని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి పాలనలో అదే పథకం ద్వారా మహిళలు పొందు తున్నది రూ.15వేలు అని, ఈ రకంగా 50లక్షల మంది డ్వాక్రా మహిళలకు జగన్‌రెడ్డి టోకరా వేశారని అన్నారు. నేడు రాష్ట్రంలో కోటి 14లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉంటే వారిని 79లక్షలకు వైసీపీ ప్రభుత్వం కుందించిందని, ఇందులో 35లక్షల మందికి మొండి చేయి చూపారని ఎద్దేవ చేశారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచాడని, ప్రతి వస్తువుపై ధరను పెంచి ఒక్కొక్క కుటుంబంపై 57 నెలల పాలనలో రూ.3లక్షల భారం మోపిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి అని అన్నారు. టిడిపి పాలనలో సున్నా వడ్డీకి రూ.5లక్షలు వర్తింప జేస్తే, వైసీపీ ప్రభుత్వం రూజ3లక్షలకు కోత కోసి మహిళలను మోసం చేసిందని అన్నారు. ఇళ్ల నిర్మాణం పేరుతో మహిళలను అప్పుల పాలు చేశారని, పెళ్లి కానుక రద్దు చేశారని, ఎన్‌సిఆర్‌బి ప్రకారం 2022లో మహిళలపై 25,503 నేరాలు జరిగాయని, 601 అత్యాచారాలు, 180 అత్యాచార యత్నాలు వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి 57నెలల అధికారంలో మహిళలపై 2లక్షలకు పైగా నేరాలు నమోదు అయ్యాయని, దేశ వ్యాప్తంగా మహిళలపై జరిగిన దాడుల నేరాల్లో 3వ వంతు ఆంధ్రప్రదేశ్‌లేనని అన్నారు. ఈ విధంగా అన్ని రకాలుగా జగన్మోహనరెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ వెనకబడి ఉందని గుర్తు చేశారు. మోసం చేసే పార్టీని రాన్నున్న ఎన్నికల్లో ఇంటికి పంపించాలనే ధృఢ సంకల్పాన్ని రాష్ట్ర ప్రజలు కల్గి ఉండాలని ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు.

## ఎంపీపీ చేతుల మీదుగా చరవాణీలు

కారంచేడు, మేజర్ న్యూస్: ఎంపీపీ నీరికట్టు వాసుబాబు చేతుల మీదుగా మండలంలోని ఎంపీటీసీలకు మరియు జడ్పీటీసీకి చరవాణీలు (సెల్‌ఫోన్లు) అంద జేయడం జరిగింది. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశపు హాలులో బుధవారం ఎంపీపీ నీరికట్టు వాసుబాబు ఎంపీటీసీలకు, జడ్పీటీసీకి సెల్‌ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా నీరికట్టు వాసుబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే తాజా సమాచారం నేరుగా గ్రూపులలో ఎంపీటీసీలకు, జడ్పీటీసీలకు చేరేందుకు ప్రభుత్వం సెల్‌ఫోన్లు పంపిణీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావుతో పాటు జడ్పీటీసీ యార్లగడ్డ రజని మరియు మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు తదితర నాయకులు పాల్గొన్నారు.



## టిఆర్ఆర్‌జూనియర్ కళాశాలలో ఓటరు ప్రతిజ్ఞ

కందుకూరు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కందుకూరు తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పౌరశాస్త్ర అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఒరుగంటి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఓటర్ ప్రతిజ్ఞ విద్యార్థిని విద్యార్థులచే చెప్పించడం జరిగినది.



ఈ సందర్భంగా ఈ ఓటరు దినోత్సవం యొక్క ప్రత్యేకతను ఓటు విలువ గురించి అధ్యాపకులు ఒరుగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో అతిపెద్ద దేశం భారతదేశం ప్రజాస్వామ్యానికి మూలం ఓటు అని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మస్తాన్వలి చుండూరి బాబురావు కలగట్ల హజరత్తయ్య, బి వి కాశీ రత్నం, పరుచూరి ఉష ,శిరీష ,అధ్యాపకేతర సిబ్బంది ఫిజికల్ డైరెక్టర్ టి సుబ్బారావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇత్తడి దీనమ్మకి పాపారావు ఘననివాళి

దర్శి, మేజర్‌న్యూస్: దరిశి మున్సిపాలిటీలోని 3వ వార్డ్ టిడిపి కౌన్సిలర్ ఇత్తడి దినకర్ తల్లి ఇత్తడి దీనమ్మ(82) మృతి చెందింది. దర్శి క్రిస్టియన్ పాలెంలో తన నివాసంలో మృతి చెందింది. ఆమె మృతదేహానికి దర్శి టిడిపి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు యాదగిరి వాసు, గర్నెపూడి స్టీవెన్, తలారి కోటయ్య, సంఘ తిరుపతిరావు, నారపుశెట్టి మధు, నక్క రంగా, కూటాల శ్రీను, కల్లూరు సుబ్బు, పుల్లలచెరువు చిన్న, బత్తుల శ్రీనాథ్, అణువలమూరి మస్తాన్వలి, జిసి అనిల్, కోటయ్య, టిడిపి నాయకులు నివాళులర్పించారు.



## పొదిలి సిఐగా ఈశ్వర్‌రావు,ఎస్ఐగా శ్రీకాంత్‌రెడ్డి





పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి సెబ్ సిఐగా బి ఈశ్వరరావు బాధ్యతలు చేపట్టారు.గత గత కొంత కాలంగా ఖాళీగా ఉన్న స్థానంలో మంగళగిరి సిఐగా పనిచేస్తూ పొదిలి సెబ్ సిఐగా బాధ్యతలు శ్వీకరిం చారు.అలాగే ఇప్పటి వరకు ఇక్కడ సెబ్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాజేంద్రప్రసాద్ మంగళగిరికి బదిలీ అయ్యారు.గుంటూరు జిల్లా నరసరావుపేట ఇంటిలిజెన్స్ ఎస్ఐగా పనిచేస్తున్న డాకా శ్రీకాంత్‌రెడ్డి ఇక్కడికి బదిలీ అయ్యారు.ఈ సంధర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన సెబ్ సిఐ,ఎస్ఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎక్కడ బెల్టు షాపులు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎక్కడ నాటుసారా ,గంజాయి వంటి వాటిని విక్రయిస్తే జైలు తప్పదన్నారు.గ్రామాల్లో జూదం,మద్యం,సారా విక్రయాలు జరుగుతుంటే తమ శాఖ అధికారులకు సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## బెల్లంకొండలో జాతీయ ఓటర్ల దినోత్సవం



పొదిలి,మేజర్‌న్యూస్ : బెల్లంకొండ కళాశాలల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. కళాశాల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాస్, బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన వారందరూ వారి ఓటు హక్కు కోసం పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. డబ్బు, ఇతర ప్రలోభాలకు లొంగకుండా ఉత్తమ నాయకులను ఎన్నుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని దైవ సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బిఈడీ, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపల్ తోట శ్రీనివాసులు, నారపుశెట్టి నాయుడు, అధ్యాపకులు ఝాన్సీ ప్రియ, మెహ్రాజ్, హమీద, దాసులయ్య, అబ్దుల్లా, ఎన్.దిబ్బారెడ్డి, సుబ్బారావు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద ఫెన్షనర్ల ధర్నా

పొదిలి,మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఫెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ, స్థానిక ప్రభుత్వ ఫెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. డిమాండ్‌లతో



కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డికి అందచేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని తహసిల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో అసోసియేటెడ్ అధ్యక్షులు ఏ.వీరారెడ్డి, అధ్యక్షులు ఏ.బాదుల్లా,ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.మదార్‌వలి, కోశాధికారి సిహెచ్.వి. సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా సంస్థ మరియు రాజనీతి శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో, ఐక్యుఏసి సహకారంతో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని



నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్.రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకుని, రాబోయే అసెంబ్లీ మరియు సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఐక్యుఏసి విభాగాధిపతి, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ పి. రాజగోపాల్ మాట్లాడుతూ పౌరులు తమకు మెరుగైన సంక్షేమం, అభివృద్ధిని అందించే ప్రభుత్వాలను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సంస్థ కోఆర్డినేటర్ మరియు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు నరేష్ రాజా, జాతీయ సేవా సంస్థ రెండవ కోఆర్డినేటర్ డాక్టర్. శంకర్ రావు, అధ్యాపకులు, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, డాక్టర్ బి. అనూష, శ్రీమతి డి.ఇంద్రజ, డాక్టర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి

### - ఆందోళనలో కుటుంబసభ్యులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని సందుగడ్డ ప్రాంతానికి చెందిన సంగిశెట్టి రామయ్య అనేవ్యక్తి అదృశ్యమై మూడు రోజులు గడుస్తున్నా కనిపించక పోవడంతో కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వివరాలకు సంగిశెట్టి రామయ్య గత కొన్నిరోజులుగా మతిస్థిమితం సరిగా లేకుండా ఉండి ఇంటిలో గతసోమవారం రాత్రి నిద్రించి తెల్లవారేసరికి పడుకున్న రామయ్య లేకపోవడంతో కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పరిసరాలలో మండలంలో గ్రామాలలో గాలించినా కనపడక పోవడంతో తీవ్రఆందోళన చెందుతున్నారు. కుటుంబ సభ్యులు స్థానిక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. సంగిశెట్టి రామయ్య కనిపించిన యెడల 8970768888, 9704945945, 9618393661 నెంబర్లకు తెలియజేయగలరని కుటుంబసభ్యులు కోరుతున్నారు.



## త్వరలో ఎన్నికలకు సిద్ధంకండి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ

పామూరు, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సిపిఐ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని గుజ్జుల ఎలమందారెడ్డి భవన్‌లో సిపిఐ పామూరు, సి.ఎస్.పురం మండల సమితి సమావేశం మస్తాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నేపల్లి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేవలం ఎన్నికల



సమయంలో మతాన్ని అడ్డం పెట్టుకొని, ఓట్లు వేయించుకోవాలని చూస్తుందని అందుకనే అయోధ్య రామ మందిరం ముసుగులో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు రాబట్టుకోవాలని చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి ఆ హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, సి.ఎస్.పురం మండల కార్యదర్శి మస్తాన్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, నరసింహులు, రమేష్, నరసింహారావు, వెంకట రెడ్డి, మోహన్ రావు, సూరిబాబు, అబ్బిశెట్టి, రఘునాథరెడ్డి, మహేష్, ప్రసాద్, రమణారెడ్డి, నాయబ్ రసూల్, వెంకటేశ్వర్లు, మరియమ్మ, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.





## అద్దంకిలో వైసీపీ జెండా ఎగరాలి

పంగులూరు, మేజర్ న్యూస్: అద్దంకి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చేయాలని అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. మండలంలోని రామకూరు గ్రామంలో పల్లె పల్లెకు హనిమి రెడ్డి అన్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇంఛార్జి పానెం చిన్న హనిమి రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన హనిమి రెడ్డి వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ గా వెళ్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. వచ్చే ఎన్నికల్లో మీ పూర్తి మద్దతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చి అఖండ మెజార్టీతో అద్దంకి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేల చేయాలని అన్నారు. అద్దంకి అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని నిరూపించాలని ఎమ్మెల్యేగా లిహనిమిరెడ్డిలి అనే నన్ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, గొల్లపూడి నాగేశ్వరరావు, ,వైస్ ఎంపీపీలు,ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,మండల స్థాయి వైఎస్ఆర్‌సీపీ నాయకులు,వివిధ హొదాలలో ఉన్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## క్రీడాకారుల ప్రతిభ గుర్తింపుకు ఆడుదాం ఆంధ్ర పోటీలు

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి క్రీడలు నిర్వహించడం లేదన్నారు.మట్టిలోని మాణిక్యాలు గుర్తించి వెలుగులోనికి తీసుకురావడమే సీఎం జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఆశయమని తెలిపారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రోత్సహించేందుకు ఈ ఆటల పోటీలు ఉపయోగ పడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ మేనేజర్ ప్రసాదు, వైసిపి నాయకులు దాసరి మురళి కృష్ణ, పిఈటిలు, క్రీడాకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ర్యాలీ



కందుకూరు, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కందుకూరు పట్టణంలోని బిఆర్ ఆక్స్ ఫర్డ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులతో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె యండి రఫీ ఆధ్వర్యంలో పట్టణంలో మాచవరం రోడ్ నందు ఆక్స్ఫర్డ్ కాలేజ్ నుండి గవర్నమెంట్ హాస్పి టల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ రహదారి భద్రత యొక్క ముఖ్య ఉద్దేశము ప్రతి ఒక్క వాహన చోదకుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారినపడకుండా మీరు మీయొక్క కుటుంబసభ్యులు క్షేమంగా ఉండాలని మరియు ముఖ్యం గా యువకులు, విద్యార్థులు, టూ వీలర్స్ మీద వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఓవర్ స్పీడ్ వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లాలని జీవితం చాలా విలువైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై హనీఫ్, బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ ల చైర్మన్ ఉస్సం భాస్కరరావు,కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు, ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు,షావుల్ హమీద్,ఇర్ఫాన్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు..

## జాతీయ జెండాను గౌరవించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష అభియాన్, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా, జాతీయ గౌరవ చిహ్నాల పరిరక్షణ చట్టం 1971 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ జాతీయ జెండాను గౌరవించాలని అన్నారు. జాతీయ గౌరవ చిహ్నాల పరిరక్షణ చట్టం 1971 లోని నిబంధనల ప్రకారం జాతీయ జెండాను అవమానపరిస్తే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షలేదా జరిమానా విధిస్తారని అన్నారు. ప్లాస్టిక్‌తో తయారు చేసిన భారత జాతీయ జెండాను ఉపయోగించకుండా ఉండాలని ప్రతి ఒక్కరూ కాగితపు జాతీయ జెండాలను ఉపయోగిస్తూ ఫ్లాగ్ కోడ్‌ను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జెబి మల్లికార్జునరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు, వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యరావు, కౌన్సిలర్ ఎర్రబెల్లి దేవరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో రైతులకు రెవెన్యూ భూసమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా గురువారం సిపిఎం అనుబంధ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం



ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహశీల్దార్ సలోమికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ అరివేముల గ్రామానికి యస్సీరైతు తనభూమికి సంబంధించి మ్యుటేషన్ చేసి అర్జీ ఇచ్చి ఇరవై రోజులు గడచినా గ్రామ రెవెన్యూ అధికారి పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అదేవిధంగా మండలంలో పలుగ్రామాలలో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి మండలంలో రైతుల సమస్యలు పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రైతులతో తహశీల్దార్ కార్యాలయం ముట్టడించి ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు యస్.తిరుపతిరెడ్డి, యం.రత్నారెడ్డి, జవ్వాజి మోహన్, వెంకటేశ్వర్‌రెడ్డి, ముసలయ్య, నాగార్జున, నరసింహులు, తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు:దామచర్ల జనార్దన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ తెలియజేశారు. భారతదేశానికి రాజ్యాంగం అమలు కావడంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషి ఎనలేనిదని గురువారం పత్రికా ప్రకటన ద్వారా అన్నారు. నేడు దేశ ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా స్వేచ్ఛగా బ్రతుకుతున్నారంటే దానికి కారణం మన రాజ్యాంగం అని అన్నారు. కానీ నేడు మన రాష్ట్రంలో తమ అడ్డగోలు విధానాలతో, చీకటి జీవోలతో వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ప్రజల స్వేచ్ఛను హరిస్తోందని అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి గణతంత్ర దినోత్సవం జరిపే నైతికత లేదని అన్నారు. రాష్ట్రంలో దెబ్బతిన్న రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే శక్తి నారా చంద్రబాబు నాయుడు అని, ప్రజలందరి ఆశీస్సులతో చంద్రబాబు ముఖ్యమంత్రి కానున్నారని దామచర్ల జనార్దన్ తెలిపారు.

## జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఏపి వర్కింగ్ ఇన్‌చార్జ్‌గా మక్కెన థామస్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఏపి వర్కింగ్ (ఎస్సీ, ఎస్టీ సెల్) ఇన్‌చార్జ్‌గా మక్కెన థామస్ నియమితులైయ్యారు. ఈ మేరకు ఫౌండర్, ఛైర్మన్, సిఈవో తూము రామచంద్ర నాయుడు నియామక ఉత్తర్వులను విడుదల చేశారు. ఒంగోలు వాసి అయిన మక్కెన థామస్ అందరికి సుపరిచితుడు. ఎంఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రజాపౌరుషం పక్ష పత్రిక ద్వారా సమాజంలో మంచి గుర్తింపు ఉంది. ఈ క్రమంలో థామస్‌కు మరో అరుదైన అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి సిద్ధాంతాలు, ఆదేశాలకు లోబడి సమాజంలో రుగ్మతులైన అలుపెరని పోరాటం చేస్తామని థామస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ వేదిక ద్వారా మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. థామస్‌కు ఈ పదవీ రావడంపై బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : 75వ గణతంత్ర దిన వేడుకలు విజయవంతంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. జిల్లా స్థాయి వేడుకలు జరిగే పోలీసు పరేడ్ గ్రౌండ్లో ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మలిక గర్గ్‌తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ వేడుకలలో పాల్గొనేందుకు, వీక్షించేందుకు వచ్చే వారి హెూదాను, సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమ నిర్వహణలో సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని చెప్పారు.

అతిధులకు సీట్ల కేటాయింపు, వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేడుకలను వీక్షించేందుకు వచ్చే వారికి త్రాగునీరు, ఇతర స్నాక్స్ అందుబాటులో ఉంచాలన్నారు. పోలీసు కవాతు, శకటాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్థిష్ట సమయం ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ఆయా శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను తెలియజేసేలా స్టాల్స్ ఉండాలని, ఈ దిశగా వీటి ఏర్పాట్ల విషయంలో శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు అవుతున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ వెంట డిఆర్ఓ ఆర్. శ్రీలత, ఒంగోలు ఆర్డిఓ విశ్వేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిఎస్‌బి డిఎస్పీ బి. మరియాదాసు, ఏఆర్ డిఎస్పీ వెంకటేశ్వరరావు, సిఐలు ఉన్నారు.

## పార్టీ కోసం కష్టపడి పని చేయండి

### కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తను గుర్తిస్తాం

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జెండా ఎగర వేయాలంటే ఇప్పటినుంచి గ్రామాల్లో ఉన్న కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేసి పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తని గుర్తిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కార్యకర్తలకు భరోసా కల్పించారు. గురువారం మండల పరిధిలోని కే.బిట్రగుంట, నందనవనం, జరుగుమల్లి, చింతలపాలెం, దావగూడూరు, చిలుకూరుపాడు, ఎడ్లూరుపాడు గ్రామాలలో ప్రతి కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగర ఎందుకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. పార్టీకి పట్టుకొమ్మలు కార్యకర్తలేనని కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే ప్రధానంగా గ్రామాలలో ఓటర్ లిస్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది బయట దేశాల్లో ఉన్నారని వారిని ఒక ఓటు కూడా పక్కగా పోనికుండా ప్రతి ఓటు తెలుగుదేశం సైకిల్ గుర్తుపై ఓటు వేసేందుకు ఓట్లను సంప్రదించాలన్నారు. అయితే కార్యకర్తలు నాయకులు కలిసిమెలిసి పనిచేస్తేనే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టాలన్నా ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెదబాబు, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, రమేష్ రెడ్డి, నరాల సోమయ్య, వి.శివాజీ, ఎర్ర కిరణ్, నల్లమోతు వెంకటేశ్వర్లు, సిహెచ్ బ్రహ్మేంద్ర, జీవి వెంకటేశ్వర్లు, రాంబాబు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నేను లోకల్...వలస పక్షులు వస్తుంటాయి.. పోతుంటాయి

### రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన చంద్రబాబు - ఎన్నికల ప్రచారంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి







దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో నేను లోకల్ అని జగనన్న తనను వైకాపా అభ్యర్థిగా ప్రకటించారని కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి గెలిపించాలని దర్శి వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. శివప్రసాద్‌రెడ్డి గురువారం ఎన్నికల శంకరావం పూరించారు. దర్శి గడియార స్తంభం సెంటర్‌లో వై.ఎస్.ఆర్ విగ్రహానికి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డి పూలమాలలు వేసి నివాళ్ళ అర్పించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తాను లోకల్ అని టిడిపి వలస పక్షులు వస్తుంటాయి, పోతుతాయని అన్నారు. 2014లో చంద్రబాబు కళ్ళబొల్లి మాటలు చెప్పి తమ అభ్యర్థి ని గెలిపించుకొని మంత్రిని చేసాడని, అయితే అభివృద్ధి అనేది లేదని అన్నారు. ఐదు సంవత్సరాలు తర్వాత ఆ వ్యక్తి నియోజకవర్గం ప్రజలకు కనపడలేదన్నారు. టిడిపి అభ్యర్థులు వలస పక్షులు అని గెలిస్తే ఇక్కడ ఉంటారు, లేకపోతే ఆచూకీ కూడా ఉండదని ఎద్దేవా చేశారు. టిడిపి నాయకులు ప్రజా ప్రయోజనలు పట్టించుకోరని, ప్రజా సమస్యలు తీర్చేదే జగనన్న అన్నారు. చంద్రబాబుకి ప్రజలు అధికారం అప్పచెబితే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసాడని అన్నారు. ప్రజలు బాగుండాలి అన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న జగనన్నతోనే సాధ్యం అని అన్నారు. చంద్రబాబు నమ్మే స్థితిలో ప్రజలు లేరని, 175 స్థానాల్లో వైకాపా జెండా ఎగురవేయటం ఖాయమని అన్నారు.

## 27న పిసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయాలి

### విష్ణుప్రియ ఫంక్షన్ హాల్లో ప్రకాశం పార్టీ నేతలతో సమావేశం

### మీడియాతో డిసీసీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 27న ఒంగోలు వస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం 10:30 గంటలకు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఒంగోలులో జరుగుతున్న ప్రకాశం జిల్లా కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సమీక్షలు నిర్వహి స్తారు. ఈ కార్యక్రమానికి సిడబ్ల్యుసి సభ్యులు కొప్పుల రాజు, డా 'ఎన్ రఘువీరా రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు, ఏఐసిసి జనరల్ సెక్రెటరీ, పార్లమెంట్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్యం ఠాగూర్, సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, ఏఐసీసీ కార్యదర్శి మేయప్పన్, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మస్తాన్వలి ఇంకా జాతీయ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొంటారు. ప్రకాశం జిల్లాలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమా నులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వేదిక గుంటూరు రోడ్డులోని ఒంగోలు మార్కెట్ యార్డ్ సమీపంలో విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్లో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లి కార్జునరావు, జిల్లా ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి, పిసిసి సభ్యులు ఎస్కే రసూల్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి, జిల్లా ఐఎన్టీయుసీ చైర్మన్ ఉంగరాలు శ్రీనివాసరావు, ఒంగోలు మండల పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, జిల్లా నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్, కరీం బేగ్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ నాయకులు వెలిగొండ ప్రాజెక్ట్ పనులు పూర్తి కాకుండానే, పూర్తి అయినట్లు చెప్పుకోవడం హాస్యాస్పదం

**- జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇమ్మడి కాశీనాథ్**



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: రాబోయే అసెంబ్లీ ఎన్నికలల్లో పశ్చిమ ప్రకాశ ప్రాంత ప్రజల ప్రజాగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని ప్రాజెక్ట్ యొక్క రెండు టన్నెల్స్ పూర్తి అయ్యాయని ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞత పేరుతో వారికి, వారే చెప్పుకోవటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, వాస్తవానికి రెండో టన్నెల్ పూర్తి కావడానికి మరో ఎనిమిది నెలలు పడు తుందని నిపుణుల అంచనా. ప్రస్తుతం డిజైన్ ని పట్టించు కోకుండా వాల్ ప్లాస్టింగ్ చేసి 'మమ' అని పించారు. వచ్చే ఎన్ని కలలో లబ్ధి పొందాలనే తాపత్రయం తప్ప నాణ్యమైన నిర్మాణాన్ని చేపట్టలేదు. టన్నెల్ వాల్ కి రింగ్ లు అమర్చి నిర్మాణం పూర్తి కావడానికి సమయం పడుతుంది. వైఎస్సార్సీపీ నాయకులు వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ & ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా ఎలా పూర్తి చేస్తారు. ముందుగా నిర్వాసితులకు పరిహారం చెల్లించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలియజేస్తున్నము. అలాగే వైఎస్సార్సీపీ నాయకులు వెలిగొండ ప్రాజెక్ట్ అన్ని టన్నెల్స్ పూర్తి అయ్యాయని తెలిపినందున ప్రాజెక్ట్ టన్నెల్స్ నాణ్యత సందర్శనకు అఖిల పక్ష నాయకులతో, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నము.

## అధికారుల నిర్లక్ష్యంతో ఆడకుండానే క్రికెట్ టీమ్ ఇంటికి



బల్లికురవ, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నియోజవర్గ స్థాయికి వెళ్లిన క్రికెట్ టీంకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నియోజవర్గ స్థాయిలో క్రికెట్ ఆడకుండానే ఇంటి ముఖం పట్టిన ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా క్రీడలను ప్రారంభించి గ్రామస్థాయి నుంచి మండల స్థాయి మండల స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి నియోజవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయికి వెళ్లేందుకు క్రీడలు నిర్వహి స్తున్నారు.అందులో భాగంగా గ్రామస్థాయిలో వివిధ క్రీడలు



నిర్వహించారు. బల్లికురవ మండ లంలో గ్రామస్థాయి నుండి మండల స్థాయికి 21 క్రికెట్ టీములు వచ్చాయి. నాలుగు విజయాలతో బల్లికురవ టీమ్ మండల స్థాయిలో విజయం సాధించి నియోజవర్గ స్థాయికి వెళ్ళింది.గురువారం బల్లికురవ క్రికెట్ టీమ్ నియోజవర్గ స్థాయిలో అద్దంకిలో క్రికెట్ ఆడేందుకు అద్దంకి వెళ్ళగా అక్కడ ఎంపీడీవో టీమ్ లోని కొందరి పేర్లు లేకపోవడంతో బల్లికురవ టీమ్ నా క్రికెట్ ఆడించేందుకు నిరాకరించారు.గ్రామస్థాయి,మండల స్థాయిలో విజయం సాధించినప్పటికీ తమ టీమ్ సభ్యుల పేర్లు ఎందుకు లిస్టులో లేవని క్రీడాకారులు ఎంపీడీవో ప్రశ్నించగా టీమ్ సభ్యుల పేర్లు బల్లికురవ నుంచి వచ్చిందని తమకు ఎలాంటి సంబంధం లేదని ఎంపీడీవో వివరించారు.దీంతో మనస్థాపానికి గురైన క్రీడాకారులు బల్లికురవ ఎంపీడీవో కార్యాలయం వద్దకు వచ్చి ధర్నాకు దిగారు.ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని క్రీడా స్ఫూర్తితో క్రీడలాడితే నియోజకవర్గ స్థాయిలో తమ పేర్లు ఎందుకు తొలగించారు అని క్రీడాకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ అధికారి తమను పట్టించుకోకపోయినా తమ సొంత ఖర్చులతో క్రికెట్ ఆడేందుకు అద్దంకి వెళితే తమకు అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే కలెక్టర్ ఫిర్యాదు చేస్తామన్నారు.దీంతో ఎంపీడీవో క్రీడాకారులతో మాట్లాడి బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమింపజేశారు.





## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం

మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్:స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు.కళాశాల ప్రాంగణం లో గల రవీంద్రనాథ్ ఠాగూర్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం లో ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు మరియు డీన్ డాక్టర్ ఎం మస్తానయ్య విద్యార్థినీ విద్యార్థుల తో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు .కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకుల్ని ఎన్నుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఆది సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కుమార్,విజయ బాబు, సురేష్ కుమార్, రాజగోపాల్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు, వాలెంటీర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ గా డాక్టర్ ఎం. షంషీర్ అలీబేగ్ నియామకం



మార్కాపురం, మేజర్ న్యూస్: మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా డాక్టర్ ఎం. షంషీర్ అలీబేగ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి గురువారం సాయంత్రం ఆయనకు అధికారికంగా ఉత్తర్వులు అందాయి. వైస్ చైర్మన్ గా పానుగంటి మురళి నియ మితులయ్యారు. ఏఎంసీ కమిటీ గౌరవ చైర్మన్ గా కెపి నాగార్జున రెడ్డి, డైరెక్టర్లుగా డాక్టర్ ఎస్.కె మక్బూల్ బాషా, పి ఎల్ పి యాదవ్, ఐ. శారద టి. ఆంజనేయులు, పేరూరి లక్ష్మీదేవి, ఎస్.కె నూర్జహాన్, ఓర్సు పాటెమ్మ , వేశపోగు రాజు, కే .వసంతకుమారి శ్రీరామ్ అంకమ్మ, చెక్క సత్యనారాయణ, ఊటుకూరు సురేష్, కె. రమాదేవి, పి ఏ సి ఎస్ చైర్మన్, జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, మున్సిపల్ చైర్ పర్సన్ లు నియమితులయ్యారు. డాక్టర్ అలీబేగ్ ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గాను, అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రెటరీగా వ్యవహరిస్తున్నారు. ఈయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీ లో కీలకంగా పనిచేస్తూ వస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ షంషీర్ అలీబేగ్ మాట్లాడుతూ తనకు ఏఎంసి చైర్మన్ గా అవకాశం కల్పించిన గౌరవ శాసనసభ్యులు కే పి నాగార్జున రెడ్డి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అలీబేగ్ మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం ప్రాంతంలోని రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గతంలో ఎన్నడలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమ ధ్యేయంగా పని పని చేస్తున్నారని అందులో భాగమే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## సరస్వతి డిగ్రీ కాలేజీలో ఘనంగా ఓటర్ల దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్న్యూస్: స్థానిక మంగమూరు రోడ్లోని శ్రీసరస్వతి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకంలో భాగంగా జాతీయ ఓటరు దినోత్సవంపై అవగాహన కార్యక్రమం జరిగినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు తెలిపారు. ఈ




కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ రమణారెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కుల, మత, జాతి, లింగ అను భేదం లేకుండా నిజాయితీ కలిగిన వ్యక్తికి ఓటు వేసినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గణేష్ రెడ్డి, గంగా శంకర్ రెడ్డి, సిఇఓ సురేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ రాజేంద్ర బాబు, రాజ్ కుమార్, నిరోష, అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైజ్లో ఓటర్లు దినోత్సవ అవగాహన సదస్సు




ఒంగోలు, మేజర్న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యములో ఏర్పాటు చేసినట్లు కళాశాల కరెస్పాండెంట్ శిద్దా హనుమంతరావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఆన్లైన్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై ప్రధానమంత్రి మోదీగారి ప్రసంగంను విద్యార్థులు తిలకించి ఎన్నో



విషయాలను తెలిసికొన్నారని, ప్రతివిద్యార్థి బాధ్యతాయుతంగా మెలగాలని, ఓటును దేశ భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ ఇస్కాల రంగమన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఓటు హక్కును కలిగిన యువతకు దానిని ఎలా వినియోగించుకోవాలి, అనే అంశముపై రైజ్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు తెలియచేశారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు టంగుటూరు తహసీల్దారు కే.సంజీవరావు చేతులమీదుగా సర్టిఫికెట్స్ను ఇప్పించటం జరిగిందని రైజ్ గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యదర్శి సూదులగుంట సంపత్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టుల పరిశీలన

పొదిలి,మేజర్న్యూస్ : స్థానిక ఐదవ వార్డులోని నవాబ్మిట్ట ప్రాంతంలో నూతన ఓట్లు మరియు తొలగించిన ఓట్ల వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్ షేక్.యాసిన్, నాయకులు కాలేషా, ముజహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం మండల కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎస్టీయు ఏపీ ఉపాధ్యాయ సంఘం జరుగుమల్లి మండల కౌన్సిల్ సమావేశం ఎంపీపీ ఎస్ చింతలపాలెం గ్రామం ఈ సమావేశం మండల శాఖ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశంలో ఆయా పోస్టులకు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్టు తీర్మానించడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా జాజుల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బడితల శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శి ఎంవి వసంతరావు, ఉపాధ్యక్షుడు జి.ఆనంద్ రావు, అదనపు కార్యదర్శి రావినూతల యేసేపు, మహిళా కార్యదర్శి వినుకొండ విజయలక్ష్మి, జిల్లా కౌన్సిలర్ దాసరి శ్రీనివాసులు, మధుసూదన్ రావు, కోటేశ్వరరావు, జరుగుమల్లి జనార్ధన్నపురం, కామేపల్లి ఎన్నికల అధికారిగా పానాపాకల శ్రీనివాసరావు, ఎన్నికల పరిశీలనలో పాల్గొన్నారు.

## నేడు ఉచిత రక్త పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

మార్టూరు, మేజర్‌న్యూస్: ఉచిత రక్త పరీక్షలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని డ్యాక్టర్స్ ఎక్సరే లేబరేటరీ అధినేత షేక్ కాలేషా మహమ్మద్ పిలుపునిచ్చారు. మార్టూరులోని స్థానిక గన్నవరం రోడ్‌లో గత 20 సంవత్సరాలుగా మీ అందరి ఆదరాభిమానాలతో నడుపుతున్న డ్యాక్టర్స్ ఎక్సరే లేబరేటరీ నందు కాలేషా సైదా, చాంద్ బి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా పేదలకు షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా షుగర్, కిడ్నీ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా మాచే నూతనంగా ప్రారంభించబడిన సంతమాగులూరు మండలం కొమ్మలపాడులో నిర్వహించిన రెండవ శాఖనందు కూడా ఉచితంగా షుగర్ పరీక్షలు కిడ్నీ పరీక్షలు చేయటం జరుగుతుంది. ఈ అవకాశాన్ని మార్టూరు, కొమ్మలపాడు పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## తనపై వచ్చిన ఆరోపణలలో వాస్తవం లేదు

టంగుటూరు, మేజర్‌న్యూస్: తనపై వచ్చిన ఆరోపణల లో ఎంత మాత్రం వాస్తవం లేదని టంగుటూరుకు చెందిన బి.హరీష్ గురువారం ప్రకటనలో తెలిపారు. టంగుటూరుకు చెందిన కల్పనా వద్దా తాను డబ్బులు తీసుకొని బోగుసుపట్టా ఇచ్చినట్లు తనపై లేనిపోని ఆరోపణలు వస్తున్నాయని అలాంటి పట్టాలి ఇవ్వటానికి తాను అధికారిని కానని, తనకు అధికారం లేదని హరీష్ తెలిపారు. ఈ విషయమై రెవిన్యూ అధికారులు నిజ నిర్ధారణ చేసి వాస్తవాలను బహిర్గతం చేయాలని ఆయన తెలిపారు. తాను ఎలాంటి ఫోర్జరీ సంతకాలు చేసి, రెవెన్యూ ముద్ర వేసి ఎవరికి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు. నకిలీ పట్టాల బాగోతంపై గతంలో పనిచేసిన తహసిల్దార్ బాలకిషోర్‌ను వివరణ అడగగా అవి నకిలీ పట్టాలు కాదని తాను తాసిల్దార్‌గా ఉన్న సమయంలో తన సంతకంతో రెవెన్యూ ముద్ర వేసి ఆలకూరపాడు, టంగుటూరు పంచాయతీలోని వెంకటాయపాలెం రోడ్డులోని జగనన్న కాలనీలో ఇచ్చిన ఒరిజినల్ పట్టా అని బాలకిషోర్ వివరణ ఇచ్చారు. ప్రస్తుత టంగుటూరు తాసిల్దారును వివరణ కొరకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

## టిడిపి నేత శ్రీనివాసరావుకు పలువురు నివాళి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాదాల శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందారు. శ్రీనివాసరావు దినకర్మ కార్యక్రమం ఆయన స్వగృహములో గురువారం జరిగింది. ఈ సందర్భంగా సంతనూతలపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజి జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, సంతనూతలపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నే మాధవిలత, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా..!

**"ఆల్ తెలుగు ప్రజా పార్టీ" జాతీయ అధ్యక్షులు శివభాగ్యరావు**

**సామాజిక స్పృహతోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం**

**బాపట్ల ప్రజలు తనకు అండగా నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడి**

**ప్రజలు బాధ్యతతో వ్యవహరిస్తే అద్భుతంగా జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని హామీ**



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు ప్రజలంతా మద్దతుగా నిలబడాలని" ఆల్ తెలుగు ప్రజా పార్టీ " జాతీయ అధ్యక్షులు శివభాగ్యరావు తెలిపారు. ఈ మేరకు బాపట్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐఆర్ఎస్ అధికారిగా ఉద్యోగ విరమణ చేసి కొన్ని సంవత్సరాలుగా స్నేహ క్లబ్, కేకేఎం సొసైటి పేరుతో ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలి పారు. పుస్తకం లేక చదువు ఆగకూడ దనే సంకల్పంతో విద్యాదాతగా కొన్ని వేల మంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత తనకే చెందుతుందన్నారు. ప్రత్యక్ష రాజకీయా ల్లోకి రావాలని గత ఎన్నికల్లో ప్రయత్నిం చినప్పటికీ ఓ రాజకీయ పార్టీ చేసిన మోసానికి అది సాధ్యపడలేదు అన్నారు. అందుకే మోసానికి తావులేని "ఆల్ తెలుగు ప్రజా పార్టీ" ద్వారా బాపట్ల నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉండేందుకు ముందుకొస్తున్నానన్నారు. తన సామాజిక కార్యక్రమాలు మరింతగా విస్తరించాలంటే తాను చట్టసభలకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నా రు. సమాజంలోని అసమానతలు రూపు మాపేందుకు తాను రాజకీయా ల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. ప్రజలు తనను అక్కున చేర్చుకుంటే రాష్ట్రంలోనే బాపట్ల నియోజకవర్గాన్ని మోడల్ నియో జకవర్గంగా చేసి చూపిస్తాను అన్నారు.

**బాపట్ల ప్రజలు తెలివైనవారు**

బాపట్ల ఓటర్లు చాలా తెలివైనవారని శివభాగ్యరావు తెలిపారు. కచ్చితంగా తన లాంటి సామాజిక స్పృహ ఉన్న వ్యక్తిని వదులుకోరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాను బాపట్ల ఎమ్మెల్యేగా గెలిస్తే గతంలో ఏ ఎమ్మెల్యే పనిచేయని రీతిలో అద్భుతంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ బెస్ట్ ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకుంటానన్నారు. నిజాయితీగా ప్రజలంతా తమ బాధ్యతను గుర్తెరిగి తనకు అండగా నిలిస్తే జిల్లా కేంద్రమైన బాపట్ల ను అద్భుతంగా అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వచ్చే ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి బాపట్ల ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉత్తమ ఇ ఆర్ ఓ అవార్డ్ అందుకున్న పి వెంకట నారాయణ



బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు ,పల్నాడు మరియు బాపట్ల జిల్లాలకు మెప్మా పి డి గా పనిచేస్తూ మెప్మా కార్యక్ర మాలలో మూడు జిల్లాల ను గౌరవ ప్రధమైన స్థానంలో ఉంచి,బాపట్ల జిల్లాలోనే అత్యంత సమస్యత్మక మైన ప్రాంతంగా ఉన్న పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం నకు ఇ ఆర్ ఓ గా కలెక్టర్ నియమింపబడి అహోరాత్రులు కష్టించి జిల్లాలోనే ఉత్తమ ఇ ఆర్ ఓ అవార్డ్ అందుకున్న పి వెంకట నారాయణ కు బాపట్ల మెప్మా సిబ్బంది అందరి తరుపున శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా,జేసీ.చామకూరి శ్రీధర్,ఆర్ డి ఓ గంధం రవీంద్ర,బాపట్ల మునిసిపల్ కమిషనర్ భానుప్ర తాప్,మెప్మా సిబ్బంది హనుమానాయక్,నవక్రాంత్,విశ్వనాథ్ వనజ మరియు మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేసిన డి.ఎస్.పి విద్య శ్రీ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మం డల పరిధి లోని ఇటీవల కా లంలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు వ్యక్తు లు చందో లు పోలీస్ స్టేషన్లో పోలీసు లకు సెల్ ఫోన్లు పోయినట్లు ఫిర్యా దులు ఇచ్చారు.దీంతో చందోలు పోలీసు లు చాకచక్యంగా వ్యవహరించి ట్రేస్ చేసి సెల్ ఫోన్లను కనుగొన్నారు.ఈ సంద ర్భంగా దొరికిన సెల్ ఫోన్లను గురువారం పోలీస్ స్టేషన్లో బాధిత వ్యక్తులకు ట్రైని డీఎస్పీ టి.విద్యా శ్రీ అందజేశారు. మండలంలో ఎవరివి అయిన సెల్ ఫోన్లు పోయినట్లు అయితే వెంటే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని డీఎస్పీ తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది



నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని తహశీల్దార్ నెహ్రూ బాబు అన్నారు.14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం అవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటు హక్కు పై అధికారులకు, ప్రజలకు తహశీల్దార్ అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క యువతీ, యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఓటు హక్కును ఎన్నికల్లో స్వేచ్ఛగా వినియోగిం చుకోవాలన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ దుర్వినియోగం జరగకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించు కోవాలన్నారు.భారతదేశ సార్వభౌమ అధికారాన్ని, ప్రజాస్వా మ్య పరిరక్షణ నష్టపోకుండా ప్రతి ఒక్క ఓటరు కులమతాలకు, రాగద్వేషాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకుని దేశ అభ్యున్నతికి పాటుపడాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నజీర్ అహ్మద్, కే.రవి, వై.రాంబాబు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడు జగనన్న



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజలందరికి పెద్దన్నగా ఉండి అభివృద్ధి చేస్తూ ప్రజా సేవకుడుగా జగనన్న నిలిచారాని మాజీ ఎమెల్యే, దర్శి వైకాపా ఇంచార్జి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారాని గురువారం ప్రారంభించారు. రాజంపల్లిలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. శివ ప్రసాద్ రెడ్డి మోటార్ సైకిల్ నడుపుతూ ఉత్సాహంగా బండి నడిపారు. కార్యకర్తలుతో బండి నడుపుతూ ఉత్సాహంగా కార్యకర్తలుతో ర్యాలీలో పాల్గొన్నారు. రాజంపల్లి, దర్శి లోని గడియార స్తంభం సెంటర్, గంగ వరం రోడ్డులోని వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు.

## పర్యావరణ పరిరక్షణే విద్యార్థుల ధ్యేయం - ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మారుతున్న వాతావరణ మార్పులకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్క విద్యార్థి సమాజాభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ మారెడ్డి. అంజిరెడ్డి అన్నారు. గురువారం విశ్వ విద్యాలయ ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్. ద్వారా నిర్వహించిన పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ వంటి కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం కుమార్ దేవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అంజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ గ్రామాలు, పట్టణాలు, నగరాలు అనే తారతమ్యం లేకుండా విరివిగా మొక్కలను నాటాలని కోరారు. ఈ విధంగా చేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతి నకుండా ఉంటుందని అన్నారు. మరొక విశిష్ట అతిథి, ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ నివారణలో విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో, వ్యక్తిగత అవసరాలకు తప్పకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధం చేయాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఏకెయూ ఎన్.ఎస్. ఎస్ సమన్వయకర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం కుమార్ దేవ్ మాట్లాడుతూ నేటి సమాజంలో గాలిలోని కలుషితాన్ని సైతం నివారించి ఆహ్లాదకరమైన వాతావరణం పెంపొంది ంచాలంటే మొక్కలను విరివిగా పెంచాలని ఎన్.ఎస్.ఎ స్‌వాలంటీర్లకు, యూనివర్సిటీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.కె.యూ. సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ సహాయక ఆచార్యులు డాక్టర్ పి.వెంకటరావు, ఆర్. శ్రీ వాసరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ ఆశిఫుద్దీన్‌తో బాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.